www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 307 | శనివారం 20, జులై 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



## సిఎం రేవంత్‌రెడ్డి అమెరికా టూర్ ఖరారు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్‌రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు.




పేజీ 2లో

## గ్రూప్-2 పరీక్షలు వాయిదా

గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది.

### వచ్చే మూడేళ్లలో పాఠశాలల

# మరింత బలోపేతం



**ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం



చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీ ల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు



### కెసిఆర్ హయాంలో

## ఆర్థిక విధ్వంసం

- ఏడు లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిన ఘనుడు
- అరచాక పాలన సాగించిన కెసిఆర్: పొంగులేటి

పేజీ 2లో

కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు.



పేజీ 2లో

## వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

- గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కెసిఆర్
- రైతులకు రుణామఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు
- జిల్లా పర్యటనలో మంత్రులు తుమ్మల, పొన్నం, శ్రీధర్ బాబు

గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు.



## రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కెసిఆర్‌దే

అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు
ఇప్పుడే రైతులు నానా యాతన పడుతున్నారు
ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

పేజీ 2లో



## లష్కర్ బోనాలకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని సిఎం రేవంత్ రెడ్డిని కమిటీ కోరింది. ఈమేరకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు ఆహ్వానించింది. ఆలయ అర్చకులు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## బీసీ జనగణన తరవాతే పంచాయతీ ఎన్నికలు

నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం
బిఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వార్త 4లో

పేజీ 2లో



## ప్రజావాణిలో మొత్తం 545 దరఖాస్తులు రాక

దరఖాస్తులను స్వీకరించిన చిన్నారెడ్డి

# వ్యవసాయం దండగ కాదు పండగ ఇది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ విధానం

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**



బోల్లేపల్లి గ్రామంలో బొల్లెపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు.గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం,ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి శ్రీ.రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు దేశ చరిత్రలో ఒకేసారి 31 వేల కోట్ల రైతురుణమాఫీ చేసిన రికార్డు మన ప్రభుత్వం సొంతం చేసుకుంది అని రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రి మండలి మరియు భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యేబొల్లెపల్లి రైతుల పక్షాన బోల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తుంది అన్నారు. కార్యక్రమంలో బొల్లేపల్లి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హరీష్ రావు ని విమర్శించే నైతిక హక్కు నీలం మదు, నర్సారెడ్డి లకు లేదు.

## నిరుపేద రైతు బండి కిష్టయ్య ప్రాణానికి ఎలాంటి హాని జరిగిన నర్సారెడ్డిదే పూర్తి బాధ్యత.



**అక్షిత న్యూస్ జూలై 19:**

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ మరియు రైతు బంధు సమితి మాజీ కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య, మాజీ ఎంపీపీ బైరెడ్డి రాధా కిషన్ రెడ్డి లు మాట్లాడుతూ దమ్మకపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు బండికిష్టయ్య ఆత్మహత్యాయత్నానికి కారణమైన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తప్పు ఒప్పుకొని బండి కిష్టయ్య ప్రాణానికి ఏదైనా హాని జరిగితే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఆత్మహత్యాయత్నానికి కారణమైన నాయకులే నిన్న దొడ్డిదారిన కిష్టయ్య ఉన్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడం సిగ్గుచేటన్నారు. నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసుపత్రికి వెళ్లిన సందర్భంలో కూడా బండి కిష్టయ్య మరియు వారి భార్య కనకవ్వ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేయంగనే ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగిందని అనడంతో మా పేరు ఎక్కడ అనొద్దు అని చెప్పి బతిమిలాడి లక్ష రూపాయలు ఇచ్చిన మాట వాస్తవము కాదా అని అన్నారు. పత్రికా ముఖంగా వీడియోలో నిరుపేద రైతు బండి కిష్టయ్య పురుగుల మందు తాగిన తర్వాత చెప్పిన మాటలు వల్లనే నర్సారెడ్డి ప్రమేయం ఉందని తెలిసిందని,తెలిసిన వెంటనే పరామర్శించడానికి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఆస్పత్రికి రాగానే కిష్టయ్యతో పాటు వారి భార్య కనుకవ్వ కూడా నర్సారెడ్డి ప్రమేయం వల్లనే ఇదంతా జరిగిందని ఏడవడంతో వెంటనే హరీష్ రావు స్పందిస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి కి ఫోన్ చేసి దీనిపై ఎంక్వయిరీ చేసి కిష్టయ్య కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూసి, దీనికి కారణమైన బాధ్యులకు శిక్ష పడేలా చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు. కానీ నిన్న కిష్టయ్య ఉన్న హాస్పిటల్ కి వెళ్లినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు గెట్టు పంచాయతీ అని అంటున్నారు.ఇద్దరు రైతుల మధ్యలో జరిగే గేట్టు పంచాయతీలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి ఎందుకు వచ్చిందని అన్నారు. అధికారం చేతిలో ఉంది కదా అని మీ ఇష్టం ఉన్నట్టు మాట మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ప్రజల బాగోగులే ధ్యేయంగా నిర్విరామంగా పనిచేసే హరీష్ రావు గారిని విమర్శించే స్థాయ మీది అని అన్నారు. కిష్టయ్య ప్రాణానికి ఎలాంటి నష్టం వాటిల్లినా కాంగ్రెస్ పార్టీ నాయకులదే పూర్తి బాధ్యత అని, నిరుపేద రైతు కిష్టయ్య కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రవర్తన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి వారిపై చర్యలు తీసుకొని కిష్టయ్య కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాసపురం సంజీవరెడ్డి, ముత్యాల కనకయ్య, ఏమల్ల రాజిరెడ్డి, చిట్కుల సురేందర్ రెడ్డి, పెద్దకుల శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ కరుణాకర్ రెడ్డి, నాయకులు జిర్ర రాజు, గొట్టే ఐలయ్య, రాముల యాదగిరి, సున్నం భాస్కర్, గీరాయిపల్లి నరసింహారెడ్డి, పెరుగు అంజయ్య, మిద్దె శంబయ్య,మేకల మల్లేశం, కోడెల మల్లేశం, నీల వెంకటేశం, ఆరె రాజు ముదిరాజ్, అర్జున పట్ల కనకయ్య, రమేష్ ముదిరాజ్, దొమ్మాట చంద్రశేఖర్, చిక్కుడు భాను, పల్లె బాబు తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీరు నిలువ చేయొద్దు రోగాల బారిన పడొద్దు... కార్పొరేటర్ సురేష్ జోషి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 13వ డివిజన్ లో మలేరియా సిబ్బంది వివర్స్ కాలనీ ఎంహెచ్ నగర్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమన్ని స్థానిక కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి విచ్చేసి కార్యక్రమన్ని ప్రారంభించి ఇంటింటికి వెళ్లి స్థానికులకు అవగాహన కల్పిస్తు కాళీ స్థలంలో నీరు నిలిచి ఉండడం వల్లనా సీజనల్ వ్యాధులు రోగాల బారిన పడకుండా కార్పొరేటర్ ఆయిల్ బాల్స్ వేయించి డ్రైనేజీ లో మలేరియా సిబ్బందితో పిచికారీ చేయించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి మన ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి నీరు నిల్వ లేకుండా ఉంచుకోవాలి ప్రజలను అప్రమత్తంగా ఉండాలి యాంటీ లార్వా యాక్టివిటీస్ కుటుంబం సమేతంగా చేద్దాం మలేరియా డెంగ్యూ జ్వరాలు రాకుండా ప్రతి శు క్రవారం మన ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా చేసుకోవాలి అని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మలేరియా హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ మలేరియా హెల్త్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఎంపీ చామలకు వినతి

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు 1923 లో "రూపాయి దాని సమస్య-పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యంగ్ కమిషన్, సైమన్ కమిషన్,రాయల్ కమిషన్ కు ఇవ్వడం వల్ల నాడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసారని, ఆనాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని , అలాంటి నాయకుని ఫోటోని కరెన్సీ నోట్లపై ముద్రించే విధంగా, పార్లమెంటులో మాట్లాడాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ ఆద్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన, ఆర్బిఐ పైన ఉందని ఎం పి అన్నారు . ఈ అంశంపై పార్లమెంట్లో మాట్లాడతానని, ఈనెల 29,30,31తేదీలలో ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే "మహాధర్నాకు" హాజరవుతానని ఎం పి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. భువగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన వారిలో కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి యాదాద్రి



భువనగిరి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, గౌరవాధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, జిల్లా ఎస్సీ /ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, తెలంగాణ దళిత సేన రాష్ట్ర అద్యక్షులు పల్లెర్ల వెంకటేష్, నాయకులు నల్ల కృష్ణ, కుడుదుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేస్తున్న షాపులోనే చోరీ చేసిన ఘరానా దొంగ అరెస్టు - భారీగా బంగారం స్వాధీనం

**వరంగల్, అక్షిత బ్యూరో:**






బంగారం కరిగించే షాపులో నమ్మకం అనే ముసుగులో పనిచేస్తూ అదును చూసి భారీ మొత్తంలో బంగారాన్ని చోరీ చేసిన ఘరానా దొంగను సిసిఎస్ మరియు మట్వాడా పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. పోలీసులకు పట్టుబడిన ఈ దొంగ నుండి పోలీసులు సుమారు 52 లక్షల విలువగల 700 గ్రాముల బంగారు బిస్కెట్లతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘరానా దొంగ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ మహరాష్ట్ర సాంగ్లీ జిల్లా, సాల్సింగే తాలూకా, భాగ్యనగర్ ప్రాంతానికి చెందిన 30 సంవత్సరాల సురేష్ లక్ష్మన్‌బాద్ ఒంటరిగా జీవిస్తూ బంగారం వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. ఈ వ్యాపారం ద్వారా వచ్చే అదాయంతో నిందితుడు త్రాగుడు, సట్టా,మట్కా లాంటి జూదాలను బానిస మారి అప్పుల పాల్కెయి కొద్ది రోజులు ఉపాధి కొసం ప్రయత్నించగా ఉపాధి దోరకపోవడంతో స్వంతం పిజ్జా వ్యాపారాన్ని కొద్ది రోజులు నిర్వహించి జల్సాల కారణంగా నిందితుడు మరోమారు ఈ వ్యాపారంలో నష్టపోయాడు. తాను చేసిన అప్పుల తీర్చాలంటే ఎద్కెనా బంగారం దుకాణంలో కొద్ది రోజులు నమ్మకంగా పనిచేసి అదును చూసి షాపులోని పెద్ద మొత్తంలో చోరీ చేసి దానిని అమ్మగా వచ్చే డబ్బుతో అప్పులు తీర్చి జల్సాలు చేయాలని నిందితుడు నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా తనకు పరిచయస్తుడి ద్వారా వరంగల్ నగరంలోని విశ్వకర్మ వీధిలో బంగారం కరిగించే బట్టి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సంజయ్ వద్ద నిందితుడు గత మే నెల 24తేదిన పనిలో చేరాడు. కొద్ది రోజులు నిందితుడు ఎంతో నమ్మకంతో పనిచేస్తూ దుకాణం యజమాని పూర్తి నమ్మకస్తుడిగా మారడంతో బట్టి దుకాణం యజమాని సంజయ్‌కి నిందితుడిపై నమ్మకం వుంచి షాపు సంబంధించిన తాళాలు అందజేసి బయటి వేళ్ళేవాడు. క్రమంలో నిందితుడు పనిచేస్తున్న దుకాణంలో కరిగించేందుకు పెద్ద మొత్తంలో బంగారం షాపులోకి రావడంతో నిందితుడు షాపులో వున్న బంగారాన్ని చోరీ చేసేందుకు సిద్దపడ్డాడు. నిందితుడు అదును చూసి గత నెల జూన్ 14 వ తేదిన షాపు యజమాని సంజయ్ పనిపై బయటకి వెళ్ళడంతో నిందితుడు షాపులోని సిసి కెమెరాలను అపివేసి దుకాణంలో వున్న ఎనిమిది వందల గ్రామాల బంగారాన్ని చోరీ చేసిన అక్కడి నుండి పారిపోయినాడు.జరిగిన దొంగతనంపై షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి అధ్వర్యంలో సిసిఎస్, మట్వాడా ఇన్స్‌స్పెక్టర్లతో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పోలీసుల వద్ద వున్న టెక్నాలజీ వినియోగించుకోని పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా కొనసాగించారు. ఈ నిఘాలో భాగంగా నిందితుడు చోరీ సోత్తును అమ్మేందుకు నిన్నటి రోజు అనగా జుల్కె 18వ తేదిన సికింద్రబాద్ నుండి విజయవాడకు రైలులో ప్రయాణిస్తున్నట్లుగా నమ్మకమైన సమచారం పోలీసులకు రావడంతో నిన్నటి రోజు సాయంత్రం 6.30 గంటలకు వరంగల్ రైల్వే స్టేషనలో నిఘా పెట్టిన పోలీసులకు నిందితుడు ఫ్లాట్‌ఫారంపై మంచినీటి బాటిల్ కోనుగోలు చేస్తూండగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తనీఖీ చేయగా చోరీ సోత్తును గుర్తించిన పోలీసులు నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి విచారించగా. చోరీ అనంతరం నిందితుడు తన స్వగ్రామానికి వెళ్ళి మూడు రోజుల అనంతరం తన వద్ద వున్న ముద్ద బంగారాన్ని అమ్మేందుకు కష్టమవుతుందని పూణేలోని నస్రాపూర్‌లో బంగారాన్ని కరిగించే బట్టి వ్యాపారం నిర్వహిస్తున్న తన మిత్రుడ్కెన సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటు వద్ద చోరీ సోత్తు బంగారాన్ని కరిగించి వంద గ్రాముల చొప్పున ఎనిమిది బిస్కెట్లుగా మార్చి అందులో వంద గ్రాముల బంగారాన్ని సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటుకి అమ్మినాడు.మిగిలిన 700 గ్రాముల బంగారాన్ని నిందితుడు నాగ్‌పూర్, అమరావతి, ముంబాయి,పూణే, హైదరాబాద్ ప్రాంతాల్లో అమ్మేందుకు యత్నించగా బంగారం అమ్ముడు పోక పోవడంతో నిందితుడు బంగారాన్ని విజయవాడలో అమ్మేందుకు రైలులో ప్రయాణిస్తున్న సమయంలో పోలీసులకు చిక్కాడు. అలాగే నిందితుడు తమ స్నేహితుడికి అమ్మిన వంద గ్రాముల బంగారాన్ని త్వరలోనే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ మీడియా కు వెల్లడించారు. నిందితుడిని సకాలంలో పట్టుకోని భారీ మొత్తంలో బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - రుణమాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు

## - ఇది సవర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఎన్నికలో ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటి సారిగా మహిళలకూ ఉచిత ప్రయాణం, రెండోదిగా ఉచిత కరెంటు బిల్లు గృహ జ్యోతి నేడు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణ మాఫీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో పాలాభిషేకం చేశారు. ముందు ముందు సామాన్య ప్రజల హామీలు కాంగ్రెస్ పార్టీ నెరవేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పేదోడి కి న్యాయం జరగాలంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారనే సాధ్యమన్నారు. తెలంగాణ మార్పు అంటే పేదోడి దగ్గరికి వచ్చిన ఫలితమే నేడు ఎంతో మంది రైతు కళ్ళల్లో ఆనందం వెలుగుతుందన్నారు.అదే విధంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగోటి శేఖర్, ముప్పిడి రవి, సింగం నర్సింహా, ముక్కముల నాగరాజు, రూపాని రాములు, నడిగోటి అంజయ్య, ఎల్లయ్య, మాధగోని శ్రీను, జక్కిలి గణేష్, శేఖర్, రఘు, నర్సింహా చారి, శివ, జలంధర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దోమల నివారణ కృషి

## కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

**హస్తినాపురం, అక్షిత ప్రతినిధి :**

దోమల నివారణ కోసం ప్రతి నివాసగృహస్తులు జాగ్రత్తలు పాటించాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బంది ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ




సందర్భంగా ప్రతి గృహస్తులు తమ ఇంటి ముందు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఎక్కువగా ఉంటాయి అన్నారు. ఖాళీ స్థలాలలో చెత్త చెదారాన్ని వేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాలనీవాసులపై ఉందన్నారు. ఇంటి ముందు చెట్ల మధ్యలో కవర్లు పేపర్లు పడి నీరు ఉండడం వల్ల దోమలు అభివృద్ధి చెందుతాయని అలాంటి పరిస్థితి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సతీష్ గౌడ్ ,నరసింహ, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# పోలవరం నిర్వాసితులకు న్యాయం దక్కేనా?



కేంద్రంలో మో-షా 3.0, రాష్ట్రంలో చంద్రబాబు 2.0 పాలన నడుస్తున్న క్రమంలో మళ్ళీ పోలవరం ప్రాజెక్టు, నిర్వాసితులకు దక్కాల్సిన న్యాయం గురించిన చర్చ జరుగుతున్నది. పారిశ్రామిక ప్రాజెక్టులు అయినా, నీటి ప్రాజెక్టులైనా, ప్రాజెక్ట్ పూర్తయినా, కాకున్నా నిర్వాసితుల సమస్యలు దశాబ్దాల తరబడి పరిష్కారం కావడం లేదనేది వాస్తవం. ఆదివాసీలు, పేద రైతులంటే ప్రభుత్వాలకు అంత చిన్న చూపు.గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో శాసన మండలిలో పిడిఎఫ్ సభ్యులుగా ఉన్న మేము పోలవరంపై ఎన్నో ప్రశ్నలు వేశాము. లఘు చర్చలు జరగాలన్నాము. కె.ఎస్. లక్ష్మణరావు ప్రాజెక్టు గురించి మాట్లాడిన ప్రతి సందర్భంలో నిర్వాసితుల సమస్యలు ఎలుగెత్తి చాటారు. పాలకపక్షం, ప్రతిపక్షం ఎవరికి వారు పోలవరంపై వారి వారి లెక్కలు, గొప్పలు చెప్పుకోవడం, తప్పుడు సమాచారాలు చెప్పడం, ప్రాజెక్టు నిర్మాణం గురించి తప్ప నిర్వాసితుల సమస్యలు పట్టించుకోలేదు. పాలకపక్షం, ప్రతిపక్షం, కేంద్ర ప్రభుత్వాలు (2004-2024) 20 ఏళ్ల కాలంలో నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఓట్ల మాటలన్నీ ఏట్లో కలిసిపోయాయి. వై.యస్. రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం పేరు చెప్పి 'పోలవరం నా కల' అని ప్రాజెక్టు లేకుండానే కాలువలు తవ్వి వెళ్లిపోయారు. కేంద్రం నుండి ప్రాజెక్టు నిధులు రాబట్టి నిర్మాణం చేయాల్సి ఉండగా కేంద్రంతో రాజీ పడి విభజన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొంత రాష్ట్ర నిధుల ఖర్చు చేసి 70 శాతం పూర్తి అయిపోయిందని ప్రజలను, విద్యార్థులను పోలవరం చూసిరండని పంపించారు. పోలవరం అంటేనే మా అయ్య కలని, నేనే పోలవరం పూర్తి చేస్తానని రివర్స్ టెండరింగ్ చేసి బడ్జెట్ కేటాయింపులు చేయకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు వెళ్తున్నట్లు నమ్మబలకడంలోనే జగన్ మోహన్ రెడ్డి పాలన గడిచిపోయింది. కాంట్రాక్టర్లు బాగుపడ్డారు. వీరి ముడుపులు పొందిన ప్రభుత్వ పెద్దలు బాగానే ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఎవరైనా పోలవరం అంటే ప్రాజెక్టు నిర్మాణమేనని ప్రజలను కూడా అలాగే నమ్మిస్తున్నారు. ప్రాజెక్టు వలన ప్రయోజనం పొందే వారి గురించే గొప్పలు చెబుతున్నారు. ప్రాజెక్టు కోసం లక్షల ఎకరాల భూమి వదులుకుంటున్న ప్రజల గురించి, వారి న్యాయమైన పరిహారం గురించి, భూమి గురించి, వాళ్ళ కాలనీల వసతుల గురించి, దీనికి అవసరమైన నిధుల గురించి లెక్కలు కచ్చితంగా చెప్పడం లేదు. ఖర్చు అంచనా లేదు. నిర్వాసితులను తక్కువగా చూపించడం, పరిహారం లెక్కలు తప్పు చెప్పడం, చివరకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నారు. నిర్వాసితులకు పరిహారమే ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధాన భాగమనే సోయ పాలకుల మాటల్లో, చేతల్లో కనిపించడం లేదు. ప్రకృతి ప్రతి ఏటా వరదలతో అటవీ ప్రాంతాన్ని, ఆదివాసులను నిండా ముంచుతుంది. పాలకులు కూడా నిర్వాసితులను నిలువునా ముంచుతున్నారు.

### ఎంత కష్టం? ఎంత నష్టం?

వి.ఆర్. పురం, కూనవరం, చింతూరు, ఎటపాక, కుక్కునూరు, దేవిపట్నం, పోలవరం, భద్రాచలంతో పాటు, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్‌లలో సుమారుగా 270 గ్రామాలు, ఈ మొత్తం మండలాలనే ఈ ప్రాజెక్టు ముంచుతుంది. దీనివల్ల గోదావరి, శబరి, వాగులు, వంకలు, కొండలు అడవులు, సారవంతమైన నేలలు, అన్ని రకాల పంటలు, చెట్లు, 1400 మిల్లీమీటర్ల వర్షపాతం, ఔషధ మొక్కలు మొత్తం జీవావరణాన్ని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తుంది. ఎనిమిది వేల రిజర్వ్ అడవులు, సుమారు 270 గ్రామాలు, 2,70,000 మంది నిర్వాసితులు, 650 చదరపు కిలో మీటర్ల షెడ్యూలు ప్రాంతం, లక్ష ఎకరాల భూమి కనుమరుగవుతున్నాయి. ఇంత విధ్వంసంతో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు ఆపాలని ఆలోచనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఒకరిని తేల్చడం కోసం మరొకరిని ముంచాలా అనే ప్రశ్నలు వచ్చాయి. ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేయడానికి ఎన్ని వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందో, ఎన్ని దశాబ్దాలు పడుతుందో తెలియదు. నా ఐదేళ్ళ కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని ఏ పాలకుడు గొప్పలు చెప్పినా వెర్రితనమే.500 టిఎంసీల భారీ నీటి సామర్థ్యం, సుమారు 180 కిలోమీటర్ల ఎడమ కాలువ ద్వారా తూర్పు గోదావరి నుండి విశాఖ వరకు 150 టిఎంసిల నీరు, కృష్ణా జిల్లాలో సుమారు 500 గ్రామాలకు తాగునీరు, రమారమి 1000 మెగావాట్ల జల విద్యుత్ ప్రయోజనాల కోసం ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు.

### ఆదివాసీల భూములంటే అంత అలుసా?

విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణం కోసం 30 వేల ఎకరాల భూమి ఇచ్చిన రైతుల గురించి గొప్పగా చెబుతారు. గొప్పగానే చెప్పాలి కూడా. మైదాన ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రజల అవసరాల కోసం, రాజధాని రింగ్ రోడ్, రైల్వే లైన్లు, రహదారులు, పేదల ఇళ్ల స్థలాల కోసం, ఆసుపత్రుల కోసం%ొా%చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి ఎకరాకు రూ. ఎన్ని లక్షలు లెక్క కట్టి పరిహారం చెల్లించారు? ఎకరా రూ. నలభై లక్షలు, ఆ పైన సొమ్ముల పరిహారం చెల్లించిన ఈ పాలకులకు ఆదివాసీ అడవి భూములు అంటే అంత అలుసా? ఆదివాసీ అడవి భూములకు రూ. రెండు లక్షల నుండి 5 లక్షల పరిహారం నిర్ణయించి చెల్లిస్తామని చెప్పడం అన్యాయం, అపహాస్యం, వివక్ష కాదా?రాష్ట్ర ప్రయోజనాల కోసం తరతరాలుగా అనుభవిస్తున్న భూమి, చెట్లను సంస్కృతి, చరిత్రను త్యాగం చేస్తున్న ఆదివాసులకు ఎంత పరిహారం ఇవ్వాలి మరి? 20 ఏళ్ల క్రితం నిర్ణయించిన రేట్లే నేడు చెల్లిస్తారా? వీళ్ళందరికీ భూమికి భూమి ఇవ్వగలరా? కోల్పోయిన భూమికి ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూమిపై అదే ఆదాయం వస్తుందా? ఆర్ అండ్ ఆర్ కాలనీలకు వసతులను ఎప్పటికీ పూర్తి చేస్తారు?

## కూనూరు సాయి కుమార్ గౌడ్ అధ్వర్యంలో ఎస్కే.మోహిన్ కి మొహరం కానుక

**- రూ.10000/- అందజేసిన పారిశ్రామిక వేత్త మిర్యాల శేషయ్య**



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మొహరం పండుగ సందర్భంగా మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ఎస్కే.మోహిన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ అధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మిర్యాల శేషయ్య పండుగ కానుకగా రూ.10000/- నగదు ను శుక్రవారం నాడు భోగారం గ్రామానికి వచ్చి అందజేశారు. అనంతరం శేషయ్య మాట్లాడుతూ కులం, మతం విభేదాలు లేకుండా పండుగ నిర్వహించే కార్యక్రమానికి అండగా ఉంటామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, గోగు సతీష్, జెల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ పదవీ విరమణ వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

.శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ పదవీ విరమణ కార్యక్రమమును పురస్కరించుకొని వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ గత 7 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో బాధ్యత యుతమైన విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు శివరాజ్ ని అభినందించారు.

# నిఘా నీడలో పాలేరుకు నీరు










## చుక్క నీరు పోకుండా భద్రత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నీటితో ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ నింపేందుకు నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో చుక్క నీరు పోకుండా కట్టుదిట్టంగా అధికారుల, సిబ్బంది నిఘాలో తరలిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో తాగు నీటి అవసరాల కోసమంటూ సాగర్ ప్రాజెక్టు నుండి 1.5 టీఎంసి నీళ్లు తరలించేందుకు కాల్వ రాజవరం మేజర్ 10 కిలో మీటర్ నుండి 135 కిలో మీటర్ దూరం కాగితపు రామచంద్రపురం వరకు ఉన్న అన్ని మేజర్ కాల్వల తూములు పకడ్బందీగా మూసి వేశారు. కాల్వ పొడవునా ఉన్న హాలియ, నిద్మనూరు, త్రిపురారం, మిర్యాలగూడ, వేములపల్లి, నేరేడుచర్ల, గరిడేపల్లి చిలుకూరు, మునగాల, నడిగూడెం, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలకు తూములు ధ్వంసం కాకుండా ఉండేలా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఖమ్మం జిల్లా పాలేరుకు త్రాగునీటి కొరకు శుక్రవారం ఉదయం 8 గంటలకు ఎడమ కాల్వ నుండి నీళ్లు విడుదల చేశరు. కాల్వ నుండి రైతులు, తదితరులు కరెంటు మోటార్ల ద్వారా నీటిని దొంగిలించకుండా నీటిపారుదల, పంచాయతీ రాజ్ అధికారులు మండల సహాయ ఇంజనీర్లు పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు మూడు షిఫ్టులలో జిల్లా కలెక్టర్ల ఆదేశాల ప్రకారం పని చేస్తున్నారు. మూడు రోజుల అధికారుల నిఘా కొనసాగుతుందని తెలిసింది. శుక్రవారం మిర్యాలగూడ ఆర్డీఓ జి.. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్. హరిబాబు, ఎంపీడీఓ ఏం. శేషగిరిశర్మలు వజీరాబాద్, థంగపాడు, కిష్టాపూర్, యాద్గార్ పల్లి తదితర మేజర్లను పరిశీలించారు.

## ఎస్బిఐ ఏపీజీవీబీ బ్యాంకులను సందర్శించిన మునుగోడు వ్యవసాయ సంచాలకులు డి ఎల్లయ్య

నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలోని శుక్రవారం పంట రుణ మాఫీ పథకం లో బాగంగా మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. డి. ఏ. డి.ఎల్లయ్య నాంపల్లి మండల కేంద్రం లో గల ఎస్బిఐ అదేవిధంగా ఏపీజీవీబీ బ్యాంక్ లను సందర్శించి రైతు ల రుణమాఫీ ప్రక్రియను బ్యాంకు వారిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఇందులో బాగంగా లక్ష లోపు రుణం మాఫీ అయిన రైతుల వివరాలు తీసుకోవడం జరిగింది. అనంతరం మండల కేంద్రం లో గల ఎరువుల దుకాణాలను సందర్శించి డీలర్లకు తగు సూచనలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారినికలిసిన స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో ఐ %డ%పిఆర్ డిపార్ట్మెంట్ లో జిల్లా పేపర్స్ వెలువడుతున్నటువంటి టెండర్ల విషయంలో గత ప్రభుత్వంలో గాని ఇప్పుడున్నటువంటి ప్రభుత్వంలో గాని ఎలాంటి రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు కేటాయించలేదు దీంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు ధనికులతో పోటీ పడలేక ప్రతిసారి వస్తున్నటువంటి టెండర్లలో ధనవంతులకే పదేపదే టెండర్లు రావడం జరుగుతుంది. దీంతో కిందివర్గాలకు తీవ్రమైనటువంటి నష్టం వాటిల్లుతున్నది ఇట్టి అంశంపై ఐ %డ%పిఆర్ డిపార్ట్మెంట్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి రాబోయే అన్ని టెండర్లలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు రిజర్వేషన్ వారి జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి కేటాయించాలని అందులో యువతకు ఎక్కువగా అవకాశాలు వచ్చే విధంగా చూడాలని, ఇప్పుడు ఇచ్చినటువంటి టెండర్ నోటిఫికేషన్ నెంబర్:002158/ అడ్వర్టైజ్మెంట్/ఏజెన్సీ /2024 ను 20 తారీఖు తో గడువు ముగుస్తుండటం తో కొంత సమయం పెంచాలనికోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిపాక నవీన్ కుమార్, నాయకులువంగూరి సిద్దు, కాటపాక సురేష్ మరియు చార్ల చిరంజీవి తదితరులు పాల్గొనడం జరిగింది

## బీసీ జనగణన తరవాతే పంచాయతీ ఎన్నికలు

**నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం**

**బీఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి**

బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణకు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తేలేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుం టున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన మీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్ ఎస్టేట్ సంబంధించిన వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకునేందకు ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలపై ఫోకస్ చేశారంటూ మండిపడ్డారు. వేలకోట్లతో నిర్మించినా కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ అన్ని కుట్రల్ని ప్రజలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని, ఇంకా చంపాలని తాము అనుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలను దిగమింగు కోలేక చెప్పాల్సి వస్తుందన్నారు. ధరణి పేరుతో రైతులు, పేదల భూములు ఇష్టారాజ్యంగా దోచుకున్నారు. ధరణి చట్టాన్ని సవరించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ మంచి చేస్తే మంచి అని చెబుతాం, కానీ వారి చెడును కూడా ప్రజలకు చూపించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వేల కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నాలుగు గోడల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని, తమది ప్రజా ప్రభుత్వం కనుక, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ జనగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని బయటకి గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పులు ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సాయం అడిగితే నామోషీ అని మిషన్ భగీరథ లాంటి వాటికి గత ప్రభుత్వం నిధులు అడగలేదని చెప్పారు. తామెంతో చేశామని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లు గొప్పలు చెప్పిన మిషన్ భగీరథ పథకం నీళ్లు రాష్ట్రంలో ఇంకా 30 శాతం మందికి చేరలేదని పేర్కొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఇంకెన్నాళ్లు..బాధను దిగమింగి నవ్వుతూ పోరాడాలి?

**అక్షిత ప్రతినిధి :**

హార్దిక్ పాండ్య! అతనికి టైమ్ ఏ మాత్రం కలిసిరావట్లేదు. ఒక్కసారిగా కెరీర్, వ్యక్తిగత జీవితంలో కష్టాలు చుట్టుముట్టాయి. తానే భవిష్యత్ భారత్ కెప్టెన్ అని మొన్నటివరకు చెప్పిన బీసీసీఐ ఇప్పుడు రోహిత్‌కు కొత్త వారసుడిని ప్రకటించింది. అంతేకాదు, హార్దిక్‌ను కనీసం వైస్‌కెప్టెన్‌గా కూడా ఎంపికచేయలేదు. మరోవైపు తన భార్య నటాషాతో విడిపోవాల్సి వచ్చింది. టీ20 వరల్డ్ కప్ విజయంతో తిరిగి తన లైఫ్ మళ్లీ చక్కపడుతుందని అనుకున్న సమయంలో హార్దిక్‌కు వరుసగా ఇలా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. హార్దిక్ కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించట్లేదు. దీంతో హార్దిక్ ధైర్యంగా ఉండాలని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. అయితే ఇప్పుడే కాదు, గత కొన్ని నెలలుగా హార్దిక్ పాండ్యనే హాట్ టాపిక్‌గా మారాడు. మీడియా, సోషల్ మీడియాలో అతని గురించే చర్చ సాగింది. వన్డే వరల్డ్ కప్-2023లో గాయపడటంతో సాఫీగ సాగే అతని జీవితం మలుపు తిరిగింది. ఈ స్టార్ ఆల్‌రౌండర్ టీమిండియాకు దూరమయ్యాడు. ఆ తర్వాత శస్త్రచికిత్స చేసుకోవడంతో తిరిగి పోటీ క్రికెట్ ఆడటానికి నెలలు పాటు వేచి ఉన్నాడు. ఎట్టకేలకు తిరిగి ఫిట్‌నెస్ సాధించుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్‌ను రెండు సార్లు ఫైనల్‌కు చేర్చి, ఓ సారి ఛాంపియన్‌గా జట్టును నిలిపిన హార్దిక్ పాండ్య గుజరాత్ ఫ్రాంచైజీని వీడాడు. తిరిగి ముంబై ఇండియన్స్ గూటికి చేరాడు. అంతేగాక రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు అందుకున్నాడు. ఇది పూర్తిగా క్రికెట్‌కు సంబంధించిన విషయమైనప్పటికీ రోహిత్, ముంబై అభిమానులు హార్దిక్‌ను దారుణంగా మైదానంలో, బయటా అవమానించారు. ఇదిలా జరుగుతుండగా తన వ్యక్తిగత జీవితంతో ప్రకంపనలు మొదలయ్యాయి. అయినప్పటికీ ప్రేక్షకుల హేళనలు, అవమానాలు తట్టుకుంటూ మైదానంలో నవ్వుతూ ముందుకు సాగాడు. ముంబై జట్టులో సహచరుల నుంచి ఆశించినంత సహకారం లభించకపోయినా మౌనంగా ఉండిపోయాడు. టీ20 వరల్డ్ కప్‌లో తిరిగి టీమిండియా జెర్సీ ధరించాడు. తానంత విలువైన ఆటగాడు ప్రపంచ వేదికపై నిరూపించాడు. బౌలింగ్, బ్యాటింగ్‌తో భారత జట్టును ఎన్నో మ్యాచ్‌ల్లో గెలిపించాడు. 13 ఏళ్ల ప్రపంచకప్ నిరీక్షణకు తెరదించడంలో హార్దిక్ కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా విమర్శించిన వాళ్లతోనే జైకొట్టించుకున్నాడు. ఈ క్రమంలో ఫైనల్‌లో విజయానంతరం హార్దిక్ భావోద్వేగానికి గురయ్యాడు. కన్నీళ్లతో తన బాధను వెల్లగక్కాడు. మరోవైపు రోహిత్ శర్మ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో హార్దిక్ పూర్తిస్థాయిలో పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా బాధ్యతలు అందుకుంటాడని భావించారంతా. కానీ బీసీసీఐ షాక్ ఇచ్చింది. నయా కోచ్ గంభీర్, సెలక్టర్లు, రోహిత్ శర్మ లేదా జట్టులోని సభ్యుల ఆటగాళ్ల నిర్ణయమో తెలియదు కానీ.. హార్దిక్‌పై వేటు వేశారు. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. దీంతో హార్దిక్ మరోసారి బాధను దిగమింగుతూ మళ్లీ నవ్వుతూ పోరాడాల్సిన సమయం వచ్చిందని స్టార్ ఆల్‌రౌండర్‌కు మద్దతుగా నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.




## పాత కోహ్లిని కాదు.. భయపడకండి.. బీసీసీఐతో విరాట్

**అక్షిత ప్రతినిధి :**

విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్.. భారత క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లుగా చరిత్రకెక్కారు. లెక్కలేని రికార్డులు సాధించారు. 2011 వన్డే ప్రపంచకప్ విజేత జట్టులో సభ్యులుగా ఉన్నారు. దూకుడుగా ప్రత్యర్థిపై మీదకు దూసుకెళ్లే ఈ ఇద్దరూ ఢిల్లీకి చెందినవాళ్లే. 2006లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కోహ్లి అరంగేట్రం చేసినప్పుడు గంభీర్ ఢిల్లీ యూనిట్‌లోనే ఉన్నాడు. కోహ్లి-గంభీర్ ఆదిలో మంచి మిత్రులుగా ఉన్నారు. 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తనకి వచ్చిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గంభీర్.. కోహ్లికి అందించాడు. 224 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంలో కోహ్లి పాత్ర కీలకమని, తొలి సెంచరీ చేసిన యువ విరాట్‌కు గంభీర్ తన అవార్డు ఇచ్చాడు. మరోవైపు గంభీర్ కోహ్లి కెప్టెన్సీలోనే తన టెస్టు కెరీర్ ముగింపు పలికాడు. అయితే ఎన్నో ఏళ్లు కలిసి క్రికెట్ ఆడిన వీరిద్దరి మధ్య గొడవల ట్రాక్ రికార్డు కూడా గొప్పగానే ఉండటం గమనార్హం. ఐపీఎల్‌లో కోహ్లి-గంభీర్ గొడవ పడిన సందర్భాలు చాలా ఉన్నాయి. 2013, 2015లో వీరిద్దరు తీవ్ర వాగ్వాదం చేసుకున్నారు. ఇక 2023లో కోహ్లి-గంభీర్ గొడవను క్రికెట్ అభిమానులు సులువుగా మరిచిపోలేరు. లక్నో మెంటార్‌గా ఉన్న గంభీర్- ఆర్సీబీ బ్యాటర్ కోహ్లి మ్యాచ్ అనంతరం ఒకరిపైనొకరు దూసుకెళ్లారు. కాగా, ఇంతటి రచ్చ అనంతరం విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్ తిరిగి కలిసి పనిచేయనున్నారు. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గంభీర్ టీమిండియా కోచ్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. శ్రీలంక పర్యటనతో గంభీర్ కోచ్ బాధ్యతలు మొదలుపెట్టనున్నాడు. అయితే లంకతో వన్డే సిరీస్‌లో కోహ్లి కూడా ఆడనున్నాడు. వీరిద్దరు తిరిగి భారత్ తరఫున ఒకటిగా పోరాడనున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య మళ్లీ గొడవలు ఏమైనా జరుగుతాయేమో అని అభిమానులతో సహా బీసీసీఐ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. అయితే అలాంటి భయాలు, ఆందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, గతంలో గంభీర్‌తో జరిగిన గొడవలను మరిచిపోయానని బీసీసీఐకి విరాట్ కోహ్లి వివరణ ఇచ్చాడు. భారత జట్టు ప్రయోజనం కోసం ఇద్దరం కలిసి పనిచేస్తామని, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ట్రై చేస్తామని కోహ్లి చెప్పాడు. గంభీర్‌తో ఎలాంటి విభేదాలు ఉండవని బీసీసీఐ పెద్దలకు కోహ్లి హామీ ఇచ్చాడు.



## సూర్యకే ఓటేసిన ప్లేయర్స్!

**అక్షిత ప్రతినిధి :**

రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడంతో వైస్ కెప్టెన్ అయిన హార్దిక్ పాండ్యా జట్టు పగ్గాలు అందుకోవడం ఖాయం అని అందరూ అనుకున్నారు. కానీ రోహిత్ స్థానంలో టీ20 సారథిగా సూర్యకుమార్ యాదవ్ ఎంపికయ్యాడు. దాంతో ప్రతి ఒక్కరు షాక్ అయ్యారు. అయితే ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై బీసీసీఐ సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ చాలా కసరత్తులు చేసిందట. రెండు రోజుల పాటు గంటలతరబడి సుదీర్ఘ చర్చలు అనంతరం నిర్ణయం తీసుకున్నారట. ప్లేయర్స్ అభిప్రాయం కూడా తీసుకున్నారట. భారత్ మరో వారం రోజుల్లో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. జట్ల ఎంపిక కోసం బీసీసీఐ సుదీర్ఘంగా చర్చలు జరిపిందట. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌కు కెప్టెన్ విషయంలో. ప్లేయర్లలో ఎక్కువ మంది సూర్యకుమార్ యాదవ్ వైపే మొగ్గు చూపారని వార్తలు వస్తున్నాయి. 'శ్రీలంక పర్యటన కోసం జట్లను ప్రకటించేందుకు బీసీసీఐ తీవ్ర కసరత్తులు చేసింది. ఆటగాళ్ల అభిప్రాయాలు కూడా తీసుకుంది. ఎక్కువమంది హార్దిక్ పాండ్యా కంటే సూర్య సారథ్యంలో ఆడేందుకు ఆసక్తి చూపారు. రెండు రోజుల పాటు గంటలతరబడి సెలక్షన్ కమిటీ చర్చించింది. వాడీవేడిగా చర్చ జరిగింది. కొన్ని విషయాలపై విభిన్న అభిప్రాయాలూ వెలుబడ్డాయి. మేనేజ్‌మెంట్ ఆటగాళ్ల వైపే మొగ్గు చూపింది' అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.



# ఐటీ ఉద్యోగులకు నిరాశే

## జీతాల పెరుగుదల అంతంతే

## టాప్ కంపెనీల్లో వృద్ధి శాతం సింగిల్ డిజిటే

**బెంగళూరు,**

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం (2023-24) నిరాశనే మిగిల్చింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాలు సిబ్బంది జీతాలను రెండంకెల స్థాయి వృద్ధిలో పెంచిన ప్రధాన ఐటీ రంగ సంస్థలు.. గత ఆర్థిక సంవత్సరం మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం చేశాయి మరి.దేశంలోని టాప్-5 ఐటీ కంపెనీల్లో మూడింట్లో వ్యయ నియంత్రణ చర్యలు స్పష్టంగా కనిపిస్తుండటం గమనార్హం. ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయా సంస్థలకు ఖర్చుల కట్టడి తప్పట్లేదు. ఇందులోభాగంగానే ఉద్యోగులకు వార్షిక వేతనాల పెంపులో కోత పెడుతున్నాయి. దీంతో మెజారిటీ ఐటీ ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి ఆఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 5 శాతం నుంచి 9 శాతం మేరకే సాలరీల్లో ఇంక్రిమెంట్లు దక్కాయి.

### దిగ్గజ సంస్థల్లో..

దేశీయ ఐటీ రంగ సంస్థల్లో రెండో అతిపెద్ద సంస్థ అయిన ఇన్ఫోసిస్‌లో గత ఆర్థిక సంవత్సరం ఉద్యోగుల జీతాలు సగటున 9 శాతమే పెరిగాయి. ఐటీ రంగ దిగ్గజం టీసీఎస్‌లోనైతే 7-9 శాతమే. విప్రో విషయానికొస్తే.. 2023-24లో 9.4 శాతంగా ఉంటే.. టెక్ మహీంద్రాలో 5.6 శాతమే. కాగా, కరోనా ప్రభావం ఉన్నప్పటికీ 2021-22లో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో కంపెనీలు తమ ఉద్యోగుల జీతాలకు రెండంకెల స్థాయిలో పెంపు శాతాన్నిచ్చాయి. టెక్ మహీంద్రా 5.2 శాతం, హెచ్‌సీఎల్ 6.8 శాతంతోనే సరిపెట్టాయి.

### ప్రతికూలతల వల్లే..

భారీ సంఖ్యలో ఉద్యోగులు, పెరుగుతున్న వ్యాపార ఖర్చులు.. భారతీయ ఐటీ రంగాన్ని దెబ్బతీస్తున్నట్టు రిక్రూట్‌మెంట్ కన్సల్టెన్సీ మిషెల్ పేజ్ ప్రతినిధి ప్రన్షు ఉపాధ్యాయ్ అన్నారు. సంస్థాగత ఆదాయం-లాభాలు తగ్గడంతో దానికి తగ్గట్టుగానే పొదుపు మంత్రం జపిస్తున్నాయన్నారు. ఇక ప్రవేశ స్థాయిలో ప్రతిభ, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల లభ్యత లేకపోవడం కూడా సమస్యగా మారిందని చెప్పారు. కాగా, సంక్లిష్టమైన సాంకేతిక నైపుణ్యాలను కలిగిన ఉద్యోగులకు 12 నుంచి 15 శాతం సగటున సాలరీలు పెరుగుతున్నట్టు రాండ్‌స్టడ్ డిజిటల్ ఇండియా ఎండీ మిలింద్ షా తెలిపారు.ఆయా సంస్థలు డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తుండటంతో ప్రతిభావంతులకు సహజంగానే పెద్దపీట దక్కుతున్నదని తెలియజేశారు. వారి అవసరాలు బాగా ఉండటంతోనే జీతాలు అంతలా పెరుగుతున్నాయని గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ఏఐ, ఎంఎల్, సైబర్‌సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ విభాగాల్లో నిపుణులకు గిరాకీ ఎక్కువగా ఉంటుందని ఆయన అంచనా వేశారు.

### మున్ముందూ తిప్పలే

దేశ, విదేశాల్లో నెలకొన్న ఆర్థిక మందగమనం ఛాయలు.. భారతీయ ఐటీ కంపెనీలకు మున్ముందు మరిన్ని ఇబ్బందులను సృష్టించగలవన్న అభిప్రాయాలు ఇప్పుడు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాల్లో ఆర్థిక సంక్షోభపు పరిస్థితులు.. దేశీయ ఐటీ కంపెనీల ఆదాయానికి ఇప్పటికే గండి కొడుతున్నాయని వారు గుర్తుచేస్తున్నారుఅందుకే భారీగా ఉద్యోగ కోతలు, అంతంతమాత్రంగా జీతాల పెంపులని ఐటీ రంగ నిపుణులు ప్రస్తుత సరళిని విశ్లేషిస్తున్నారు. అగ్ర దేశాల రక్షణాత్మక ధోరణులు, వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు కూడా ఆర్థిక వ్యవస్థల్ని ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులు మారకపోతే ఐటీయేగాక అన్ని రంగాల మనుగడకు ముప్పేనని హెచ్చరిస్తుండటం గమనార్హం.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## డిసెంబర్‌కల్లా మలబార్ ప్లాంట్ రెడీ

### మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, ప్రముఖ బంగారం, వజ్రాభరణాల తయారీ సంస్థ మలబార్ జ్యుయెల్లరీ తెలంగాణ ప్లాంట్.. ఈ ఏడాది చివరికల్లా ఉత్పత్తిలోకి రానున్నది. రూ.750 కోట్ల పెట్టుబడితో మహేశ్వరంలో ఈ నగల తయారీ కేంద్రాన్ని మలబార్ ఏర్పాటు చేస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో సంస్థ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. మొదటి దశలో ఇప్పటికే కంపెనీ రూ.183 కోట్ల పెట్టుబడులు పెట్టింది.ఈ క్రమంలోనే గురువారం మలబార్ వర్గాలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సచివాలయంలో సమావేశమయ్యారు. ప్లాంట్ నిర్మాణం తదితర వివరాలను తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మలబార్ సంస్థ మహేశ్వరంలో తెస్తున్న యూనిట్ దేశంలోనే అతిపెద్దదని చెప్పారు. డిసెంబర్‌కల్లా సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వ పాలన, పారిశ్రామిక రంగాల్లో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగంపై వచ్చే 20 ఏండ్లకు అవసరమైన ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని మంత్రి శ్రీధర్ బాబు బ్రిటీష్ హై కమిషన్, ఏర్నెస్ట్ అండ్ యంగ్(ఈ అండ్ వై) కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వం 200 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఏఐ సిటీలో బ్రిటిష్ హై కమిషన్, ఈ అండ్ వై సంస్థలు కీలక భాగస్వాములు కావాలని ఆయన కోరారు.



## దీపా దాస్ మున్షీ ని కలిసిన శీలం శ్రీనివాస్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ కేరళ లక్షద్వీప్ తెలంగాణ రాష్ట్రాల ఇన్చార్జ్ మాజీ కేంద్ర మంత్రివర్యులు దీపా దాస్ మున్షీ ని ఖమ్మం కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరావు అభిమాని శీలం శ్రీనివాస్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ రాష్ట్రంలో కురియన్ కమిటీ పరిశీలనలు దేశంలో ఇండియా కూటమి ముందున్న సానుకూలతలు సవాళ్లు వంటి పలు అంశాలపై చర్చిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీజీ ఇచ్చిన మాటను నిజం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ ఫలాలు ఒక్కొక్కటిగా ప్రజలకందుతున్న తీరు రైతు రుణమాఫీతో లక్షలాది రైతన్నల ఆనందోత్సాహాల సంబరాలను వారితో పంచుకోన్నారు.

## మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి..ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి:



మాడ్గులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీపీఎం మండల నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా నల్లగొండ, నాగార్జున సాగర్,మిర్యాలగూడ మూడు నియోజకవర్గాల గ్రామాలను కలుపుకుని మాడ్గులపల్లి మండలం ఏర్పడింది.మండలం ఏర్పడి ఇప్పటికి 8 సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించకపోవడం బాధాకరం అన్నారు.మూడు నియోజకవర్గాలు కలిగి ఉన్నా అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదన్నారు.మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,విద్యార్థుల వసతి గృహం , తాసిల్దార్ తదితర కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మిర్యాలగూడ,నాగార్జున సాగర్ ఎమ్మెల్యే లు మరియు నల్లగొండ ఎమ్మెల్యే,మంత్రి ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు మండల కేంద్రంపై ప్రత్యేక చొరవ తీసుకుని మండల కేంద్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని సూచించారు.అదే విధంగా మండలంలోని గ్రామాల్లో ఉన్నటువంటి స్థానిక సమస్యలు విద్యుత్తు,తాగు నీరు,డ్రైనేజీ,రోడ్లు తదితర సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించి,అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కేవలం ఐకేపీ ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించారు అలా చేయడం వల్ల చాలా మంది రైతులకు బోనస్ అందే అవకాశం ఉండదు కాబట్టి అలా కాకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి రైతులు పండించిన ప్రతి ధాన్యం రకానికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని కోరారు.రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లాకు చెందిన కొందరు రైతులు రైల్వే కోడూరు నుండి ప్రభుత్వ అధికారులు సూచించిన నర్సరీల నుంచి 180 రూ.లకు ఒక బత్తాయి మొక్కలను కొనుగోలు చేసి తెచ్చుకున్నారు.అవి పూర్తిగా నాసిరకం మొక్కలు కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.వారికి ప్రభుత్వం ఉచితంగా బత్తాయి మొక్కలను అందించి ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ , మండల కమిటీ సభ్యులు బొమ్మకంటి అంజయ్య,పతాని శ్రీను,తంగెళ్ల నాగమణి,జూకూరి నాగయ్య,ఊరుగొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం ..నారాయణరెడ్డి

మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:



మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాడుగులపల్లి మండలంలో మాడుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కేవలం పి ఆర్ టి యు తోనే సాధ్యమవుతుందని సూచించారు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జానా రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి వల్లనే రాష్ట్రంలో పదోన్నతులు మరియు బదిలీలు సజావుగా సాగాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు రవుపుద్దీన్ ,నిరంజన్ రెడ్డి లు సంఘం సాధించిన విజయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ నాయక్ , వెంకటమ్మ, రాష్ట్ర బాధ్యులు పద్మ , దయాకర్ , జిల్లా బాధ్యులు వేణుగోపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వేములపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇంతియాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సైదిరెడ్డి ,మండల బాధ్యులు లింగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,రమేష్, కాజా, మొయినుద్దీన్, ఇంతియాజ్, వెంకట్ రెడ్డి, నిర్మల ,వినోద తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

మేడ్చల్, అక్షిత బ్యూరో :



పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్లంపేట్ 22వ వార్డు షామీర్పేట్ సంధ్య హనుమంతరావు అన్నారు.దుండిగల్ పురపాలక పరిధి మల్లంపేట్ 22వ వార్డు లో75.వ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా.కాలనీలో ఉన్నటువంటి ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలని, కాలుష్యాని ఎదుర్కొని ప్రకృతి విధ్వంసాన్ని ఆపుదాం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలిని తెలిపారు. అనంతరం అందరికీ మొక్కలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శానిటేషన్ విభాగం రఘు సుజాత హరితహారం సెక్షన్ సురేందర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం..

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:




సూర్యాపేట నియోజకవర్గం ఆత్మకూర్ ఎస్ మండలంలో పాతర్లపహాడ్ గ్రామంలో శుక్రవారం రైతులతో రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తున్నదని తెలిపారు.2014లో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ధనిక రాష్టంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిన గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాక్కులు పేల్చడం,అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు.ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని బిఆర్ఎస్,బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం వల్ల ఏడు నెలల కాలంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు.ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు.రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో నిర్వహించుకుందామని వెల్లడించారు.రైతులకు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,కాకి కృపాకర్ రెడ్డి,గోదాల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దోమలు వ్యాప్తి చెందకుండా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి

- పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో



దోమలు వ్యాప్తి చెందకుండా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని,పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన ఆలేరు మండలంలోని షారాజ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు పాఠశాలలోని



వసతులను పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. చదువులో వెనుక బడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు టి.జ్యోతి రాజును ఆదేశించారు.అనంతరం శుక్రవారం డ్రైడే కార్యక్రమం సందర్భంగా గ్రామంలో డ్రైడే పనులను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో కానీ, పాత్రలలో, తొట్లలో కానీ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి పూడ్చాలని, దోమలు వ్యాప్తి చెందకుండా కార్యాచరణ ఉండాలని అధికారులను ఆదేశించారు.వెంట మండల అభివృద్ధి అధికారి సత్య రాజేంద్రప్రసాద్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వప్న, తదితరులు ఉన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట సామూహిక అక్షర అభ్యాసాలు..

మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి సెక్టర్ లో ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి హాజరై బాచుపల్లి 19వ డివిజన్ పరిధి అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖా అమ్మమాట అంగన్వాడీ బాట అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించి.ఈ సందర్భంగా.మేయర్ మాట్లాడుతూ.రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని,అన్నారు ఐ సి డి ఎస్. సి డి పి ఓ శారద మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు.నూతన బోధన పద్ధతులతో అంగన్వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని, ఓ వైపు అంగన్వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 'అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు,అదే విధంగా గర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి తెలియజేశారు. అనంతరం మేయర్ చిన్నారులకు తల్లులకు ఆపిల్ పండ్లు,అరటి పండ్లు,బిస్కెట్లు పిల్లలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,ఐసీడీఎస్ ఆఫీసర్, సీడీపీవో డా.శారద,సూపర్వైజర్ రేణుక,అంగన్వాడీ టీచర్లు స్రవంతి భాగ్య సరిత జ్యోతి భాగ్య ఉమా వైద్య,ఆరోగ్య సిబ్బంది తదితరులు.పాల్గొన్నారు.





## గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి...!ఎంపీడీవో ఎం రామారావు

మరిపెడ అక్షిత ప్రతినిధి:-



మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల నివారణ చర్యలు తీసుకోవాలని మరిపెడ ఇన్చార్జి ఎంపీడీవో రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గాలివారీ గూడెం ,అబ్బాయి పాలెం, తదితర గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని, పిచ్చి మొక్కల తొలగింపు చేసుకోవాలని, మంచినీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు పడాలని, అవసరమైనంత బీ సింగ్ పౌడర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, దోమల నివారణ కోసం పాకింగ్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. మల్టీపర్పస్ వర్కర్స్ ఈ సీజన్ లో నిరంతరం గ్రామపంచాయతీకి అందుబాటులో ఉండాలని ఎలాంటి ప్రమాదాలు సంభవించిన స్పందించే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ భాగస్వామ్యం చేసుకొని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నా సిబ్బంది, తండాలు వివిధ కాలనీలు తిరిగి ప్రజలకు మందులు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీలక్ష్మి, కరోబార్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఏఎన్ఎం బోడ విజయ, గ్రామస్తులు ఒంటి కొమ్ము దేవేందర్ రెడ్డి, జిన్నా లచ్చయ్య, ఆశా కార్యకర్తలు, రహేళ, మాధవి, గ్రామస్థాయి ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించండి -మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు (గంగానగర్) కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పర్యటించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి .అనంతరం ఇండ్ల మధ్యలో ఉన్న చెత్తను మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి తొలగించిన మర్రి నిరంజన్ రెడ్డి . ఈ సందర్భంగా చైర్మన్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రానున్నది వర్షాకాలమని పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు, ప్రజలందరూ కూడా వీధులు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు సహకరించాలన్నారు. కాలనీలలో దోమల బెడదను నివారించేందుకు ఫాగింగ్ (స్ప్రే) చేయాలని వర్షపు నీరు చెత్తా,చెదారం,మురుగును తొలగించాలని సిబ్బందికి సూచించారు, బొంగులూరు గేట్ నుండి పటేల్ గూడా వరకు వెళ్లే ప్రధాన రహదారి పనులను బోనాల పండుగ వరకు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు , కాంట్రాక్ట్ ర్ లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, స్థానిక వార్డు కౌన్సిలర్ కుంట్ల మౌనిక ఉదయపాల్ రెడ్డి, ఏఈ వీరాంజనేయులు, వర్క్ ఇన్స్పెక్టర్ జాన్సన్, సురేష్ , కాలనీ పెద్దలు రామారావు, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవ కేంద్రాన్నీ తనిఖీ చేసిన జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాలను శుక్రవారం జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి దరకాస్తుల నమోదు , సవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆన్ లైన్ లో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల వివరాలు నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. దాదాపు 30 నిముషాలు ఆపరేటర్ వద్ద నిలబడి ప్రతి అంశము పై అడిగి తెలుసుకున్నారు . దరఖాస్తు అందజేసే క్రమం లో యజమాని ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్ నకలు పత్రాలు జత చేసిన విద్యుత్, గ్యాస్ తదితర ఆరు గ్యారంటీ లు, ఎడిట్ ఆప్షన్,,రేషన్ కార్డు లేని వారు ఆధార్ జిరాక్స్ పత్రం లు ఎందుకు అప్లోడ్ కాలేదో ఆపరేటర్ ను అడిగి తెలుకున్నారు.. వచ్చిన అర్జీదారులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన లో వచ్చిన అర్జీలలో ఆన్ లైన్ లో అర్హులుగా ఉన్న వారి నుండి అందించిన అన్ని రకాల దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు.వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తుదారుల వినతులు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. కమిషనర్ వెంట సెక్రెటరీ విజయలక్ష్మి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com






# డిసెంబర్‌లో కన్నప్ప విడుదల


## పుష్ప-2తో పోటీకి సన్నద్ధం

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. భారీ బడ్జెట్, పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా విడుదల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా విష్ణు పెట్టిన పోస్ట్‌తో రిలీజ్‌పై కారిటీ వచ్చింది. 'డిసెంబరు 2024' అని ఆయన ట్వీట్ చేశారు. కన్నప్ప హ్యాష్‌ట్యాగ్ జోడించారు. విడుదల తేదీని త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. 'పుష్ప 2' డిసెంబరు 6న రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' డిసెంబరు మూడు,నాలుగో వారంలో విడుదలయ్యే అవకాశాలున్నాయని సినీ వర్గాల సమాచారం. ఈ పాన్ ఇండియా చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ఈ సినిమాలో సందడి చేయనున్నారు. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. అధిక భాగం షూటింగ్ న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మోహన్ బాబు ఓ సందర్భంలో అన్నారు. ఈ చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇటీవల సోషల్ మీడియాలోనూ విడుదలై, ప్రేక్షకులను అలరించింది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా హాలీవుడ్ లెవల్లో ఉన్న ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.ఒకవేళ ఇదే నిజమైతే మంచు విష్ణు భారీ సాహసం చేయబోతున్నాడు. ఎందుకంటే ఇప్పటికే డిసెంబర్‌ను బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ బుక్ చేసుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప ది రూల్ రాబోతుంది. డిసెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ సినిమాకు పోటిగా కన్నప్పను దించడం అనేది సాహసంతో కూడుకున్న పని అని ఇది కన్నప్పకు ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. కాగా కన్నప్ప విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






# ఫిల్మ్ సిటీలో శరవేగంగా తండేల్ చిత్రీకరణ



**నాగచైతన్య, లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి రెండోసారి తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. వీరిద్దరూ జంటగా 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. చందు మొండేటి దర్శకుడు.**



అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ప్రధాన పాత్రధారులపై కీలకమైన టాకీ పార్టును తెరకెక్కిస్తు న్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో నాగచైతన్య, సాయిపల్లవి డీగ్లామర్ పాత్రల్లో నటిస్తున్నారు. పాత్రలు వేషం, సంభాషణలు అత్యంత సహజంగా ఉంటాయని, భారీ హంగుల తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. 'విరాటపర్వం', 'గార్గి' చిత్రాల్లో నటనకుగానూ ఉత్తమ నటిగా రెండు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాల్ని సొంతం చేసుకున్నారు సాయిపల్లవి.

# అల్లు అర్జున్‌తో సుకుమార్ గొడవ పడ్డారా ?

## చిత్రం షూటింగ్ డిలేపై సర్వత్రా అనుమానాలు

ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రాలలో పుష్ప ఒకటి. బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా భారీ బ్డజెట్‌తో తెరకెక్కుతుంది. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి గత రెండు రోజులుగా ఒక వార్త సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుంది. దర్శకుడు సుకుమార్, అల్లు అర్జున్‌ల మధ్య ఉన్న రిలేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఆర్య సినిమాతో మొదలైన ఈ జర్నీ ఇప్పటివరకు కొనసాగుతుంది. అయితే తాజాగా వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తుంది. పుష్ప 2 షూటింగ్ చివరి దశలో ఉన్న క్రమంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు.. దీంతో అల్లు అర్జున్ సుకుమార్ మీద ఉన్న కోపంతో తన గడ్డం తీసేసి ట్రిప్‌కు చెక్కేసారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే గడ్డం పెరిగే బన్నీ షూటింగ్‌కు వచ్చేలోపు సుకుమార్ ట్రిప్‌కు వెళ్లబోతున్నాడని తెలుస్తుంది. దీంతో ఈ విషయం నిజామా కాదా అనేది తెలియాలంటే చిత్రబృందం ప్రకటించేవరకు ఆగాల్సిందే. మరోవైపు వీరి గొడవ వలన ఈ షూటింగ్ వాయిదా పడిందని ఇప్పటికే ఆగష్టు నుంచి డిసెంబర్‌కు వాయిదా పడిన ఈ చిత్రం డిసెంబర్‌లో అయిన విడుదల అవుతుందా లేదా 2025 లోకి వెళుతుందా అనేది తెలియాల్సి ఉంది. మరోవైపు ఈ మూవీ షూటింగ్ జూలై ఎండింగ్ నాటికి ముగించాలని అల్లు అర్జున్ ఆర్డర్ వేసినట్లు సమాచారం. అయితే షూటింగ్ పూర్తి కావడానికి ఇంకో నెల సమయం పడుతుందని. ఇప్పటికే కొన్ని ఎపిసోడ్‌లను సుకుమార్ రీడిజైన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో ఈ షూటింగ్ ఎఫెక్ట్ పడినట్లు సమాచారం. మరోవైపు వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో సుకుమార్ కన్విన్స్ కాకపోవడంతో అవి పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# మహేశ‌బాబు పుట్టిన రోజు

## ఆగస్ట్ 9న మురారి రీ రిలీజ్‌కు న్నాహాలు

మహేష్ బాబు పుట్టినరోజైన ఆగస్టు 9న అభిమానులు తమ అభిమాన నటుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతూ ఉండటం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం మహేష్ బాబు అభిమానులు రాజమౌళితో సూపర్ స్టార్ చెయ్యబోయే సినిమా గురించి ఏదైనా సమాచారం ఆరోజు ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నారు. కానీ అటువంటిదేమీ ఉండకపోవచ్చు అని తెలుస్తోంది. ఎందుకంటే ఆ సినిమా ఇంకా ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ లోనే వున్నట్టుగా భోగట్టా, అందుకని ఆ సినిమా నుండి ఎటువంటి అప్డేట్ ఉండకపోవచ్చు అని అంటున్నారు. అయితే ఆగస్టు 9 న మహేష్ అభిమానులు ఇంకో విధంగా సంబరాలు చేసుకోవచ్చు. 'మురారి' సినిమాని ఆగస్టు 9న మళ్ళీ థియేటర్స్ విడుదల చేస్తున్నారు. మహేష్ బాబు కెరీర్ తొలినాళ్లలోనే దర్శకుడు కృష్ణ వంశీ తో పనిచేసే అవకాశం దక్కింది. కృష్ణ వంశీ, మహేష్ బాబు కాంబినేషన్ లో వచ్చిన 'మురారి' సినిమా మహేష్ బాబు కెరీర్ లో ఒక కీలకమైన సినిమాగా చూపొచ్చు. ఇందులో మహేష్ బాబు నటన అత్యుత్తమంగా ఉంటుంది. ఈ సినిమా అప్పట్లో విజయవంతమైన సినిమా. నందిగం రామలింగేశ్వర రావు నిర్మాత. మహేష్ బాబు కథానాయకుడిగా నటించడం మొదలు పెట్టిన తరువాత 'మురారి' అతనికి నాలుగో సినిమా. ఈ సినిమాలో పాటలు అన్నీ పెద్ద విజయం సాధించాయి. మణిశర్మ సంగీతం ఈ సినిమాకి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సినిమా కుటుంబ సమేతంగా చూసే సినిమా కూడాను. కృష్ణవంశి అత్యద్భుతంగా తెరకెకెక్కించిన సినిమాలలో 'మురారి' ఒకటి. ఇందులో సోనాలి బెంద్రే కథానాయికగా నటించింది. సత్యనారాయణ, ప్రసాద్ బాబు, శివాజీ రాజా, చిన్నా, అల్లరి రవి బాబు, గొల్లపూడి, రఘుబాబు లాంటి నటీనటులు చాలామంది వుంటారు. లక్ష్మి ఇందులో మహేష్ బాబు తల్లిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటించగా, సుకుమారి అనే మలయాళం నటి మహేష్ బాబు నాయనమ్మగా ఇంకో ముఖ్యపాత్రలో కనపడతారు. అందరూ ఎంతో సహజసిద్ధంగా నటించి మెప్పించిన ఈ 'మురారి' సినిమా ఆగస్టు 9న మహేష్ జన్మదిన సందర్భంగా మళ్ళీ థియేటర్స్ లో విడుదలవుతోంది. అభిమానులు ఈ సినిమాతో మహేష్ జన్మదిన వేడుకల్ని సంబరంగా జరుపుకోవచ్చు అని అనుకుంటున్నారు.



# చెరువులు సాగర్ నీటితో నింపాలి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



ఖమ్మం జిల్లా కంటే నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో చెరువులు ఎండిపోయి ఉన్నాయని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నీటితో నింపాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య కోరారు. ఎఐకెఎఫ్ కమిటీ తరపున శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి పందిర్లపల్లి చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మట్టయ్య మాట్లాడుతూ యాదగిరిపల్లి , మిర్యాలగూడ పందిర్ల చెరువు విస్తీర్ణం 600 ఎకరాలు ఉంటుంది, నీళ్లు లేక చెరువు ఎండిపోయింది. చెరువు కింద నీళ్ల ఆధారంతో యాదగిరిపల్లి, మిర్యాలగూడ, బాధలాపురం, రుద్రారం, లక్ష్మీపురం గ్రామ శివారుల పంటభూములన్నీ నీటి ఆధారంతో సాగు చేయబడుతున్నవని అన్నారు. అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు ఈ చెరువుకి సాగర్ ఎడమ కాలువ నుండి ప్రత్యేక కాలువ లేక నీళ్లు చెరువులో నింపుకునే పరిస్థితి లేదన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పక్కన ఉన్న గ్రామాలలో ఎన్నో చెరువులల్లో నీళ్లు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయిన జిల్లా ప్రజాప్రతినిధులు గాని, జిల్లా ఉన్నంతాధికారులు గాని ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. నల్లగొండ జిల్లా, సూర్యాపేట జిల్లాలలో ఉన్న ఏ ఒక్క చెరువులు, కుంటలు నింపకుండా ఎడమ కాల్వ రాజవరం మేజర్ తూము నుండి తూములన్నిటిని మూసివేసి రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులను కాపలా పెట్టి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కి నీళ్లు తరలించడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలను ఒకేతీరిగా చూడాలని ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిదులను కోరారు. పక్షపాతం లేకుండా సాగర్ నుండి సూర్యాపేట జిల్లా చివరి వరకు ఉన్న చెరువులు, కుంటలను నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీళ్లతో నింపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ప్రజల త్రాగునీరు కోసం ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరువచూపాలన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై భాగంలో ఎండిపోయి ఉన్న చెరువులు, కుంటలు నింపకుండా కింద భాగంలో ఉన్న పాలేరుకి నీళ్లు తరలించడం సరైన ఆలోచన కాదన్నారు. ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన పక్షపాత ధోరణితో ఎప్పుడు ఇదే విధానాన్ని పాటిస్తున్నారన్నారు. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల రైతులని, ప్రజలని ఒకేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భరత్ పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం చేసిన నలుగురు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటిస్ లు ..

## గ్రామాల పర్యవేక్షణ పై నిర్లక్ష్యం వహించిన

## ముగ్గురు యం. పి. ఓ. లకు షోకాజ్ నోటిస్ లు..

## విధులు పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశానుసారం జిల్లా పంచాయతీ అధికారి ముగ్గురు యం.పి.ఓ.లకు, నలుగురు కార్యదర్శి లకు షోకాజు నోటిస్ జారీ చేసారు.తమ మండల పరిధిలోని పంచాయతీ లను సరియైన పర్యవేక్షణ చేయనందున మునగాల మండలం యం.పి.ఓ.భూపాల్ రెడ్డి, మట్టంపల్లి మండలం.యం.పి.ఓ. ఆంజనేయులు, నడిగూడెం యం.పి.ఓ. దుర్గ ప్రసాద్ లకు అలాగే గ్రామాలలో పారిశుద్యం సరిగ్గా లేనందున హుజూర్నగర్ మండలం, వేపల సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిజ కుమారిఓ గ్రేడ్ హుజూర్నగర్ మండలం, శ్రీనివాస పురం గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ .గ్రేడ్ మునగాల మండలం తాడ్వాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ సతీష్ .గ్రేడ్ నడిగూడెం మండలం, తెల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ కుమారి ఓ పి స్ లకు జిల్లా కలెక్టర్ షోకాజు నోటీసులు జారీ చేయవలసిందిగా జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించటం తో 7 గురికి షోకాజ్ నోటిస్ లు జారీ చేశారు

# రెడ్డి జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లు రామచంద్రారెడ్డి నియామకం

తుంగతుర్తి అక్షిత ప్రతినిధి....

రెడ్డి జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని గానుబండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డికి, రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి జాతి మహోన్నత విలువలను ఇమడింపజేస్తూ, ప్రతిక్షణం రెడ్డి జాగృతి అభివృద్ధికి, రెడ్డిల సంక్షేమం తో పాటు ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు.

# రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లకు సన్మానం







## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

## ధైర్యంగా ఉండండి

## బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

అక్షిత ప్రతినిధి, బాల్కొండ :

రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుక్రవారం నాడు భీంగల్ పట్టణంలోని సహస్ర పంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ గా నియమింపబడిన ఈరవత్రి అనిల్ కు,తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమింపబడిన మానాల మోహన్ రెడ్డికి,విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డికి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ కు సన్మాన కార్యక్రమంను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకే విద్య వైద్య వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేస్తూ కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని, ప్రజలు సొంత భూమిపై లోన్ తీసుకోకుండా ధరణితో మోసం చేశారాణి, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మేలు చేసే విధంగా రుణమాఫి చేస్తున్నారని, మాట ఇచ్చిన విధంగా ధరణి వాళ్ళ కాకుండా ప్రజల భూములు ప్రజలకు చెందాలని అధికారుల వద్ద సమస్యలు పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డి కార్యాచరణ సిద్ధం చేశారాణి ఆయన అన్నారు. కెసిఆర్ పది సాంవత్సరాలలో లక్షల రూపాయలు లోన్లు తీసుకువచ్చి అన్ని వ్యవస్థలను నాశనం చేసారని, రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా జిల్లాలో 44,600 కుటుంవాలకు లక్ష లోపు రుణమాఫి చేశారాని, అదేవిధంగా ఆగష్టు 15 వరకు 2 లక్షల రుణమాఫి చేస్తామని తెలిపారు.రైతులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రైతులు ధైర్యంగా ఉండాలని, అదేవిదంగా విద్య రంగంలో ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విదగంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు.,పార్టీ కోసం పనిచేసిన వారికీ గుర్తింపు ఉంటుందని, వారికి పదవులు దక్కే విదంగా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేసి దేశాన్ని అభివృద్ధి చేస్తే బీజేపీ దేశాన్ని అడుగునకు తొక్కేస్తునానరు. ప్రతి దానిపై జిఎస్టీ వేసి మనకు చేసిన అభివృద్ధి ఏమి లేదు. సోనియా గాంధీ కుటుంబం 20 సంవత్సరాలుగా ప్రధానిగా వుండి సొంత ఇల్లులేదని కానీ మోడీ పది సంవత్సరాలలో ఎంతో సంపాదించడాని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గానికి మూడు రాష్ట్ర పదవులు వచ్చినందుకు అన్ని స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని, అందరు బాధ్యతతో కలిసి పని చేయాలనీ ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఖనీజాభివృద్ధి చైర్మన్ ఈరావత్రి అనిల్ మాట్లాడుతూ ఈ పది సంవత్సరాలు అధికారంలో లేకున్నా కార్యకర్తలు పడ్డ కష్టాలను మేము చూశామని, పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి అందదండగ ఉండి,ఎన్నో అవకాశాలు వచ్చిన పార్టీ వదలని నేత సుదర్శన్ రెడ్డి అని,పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ఎన్ని కష్టాలు పెట్టిన భయపడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు నిలబడ్డారని అన్నారూ.ఎప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టమని, కార్యకర్తల ఋణం తీర్చుకుంటానని అన్నారు.కానీ తెరాస నాయకులకు ఏవిధంగా ప్రజల డబ్బును దోచుకుందామనే ఆలోచన ఉంటే కాంగ్రెస్ నాయకులకు మాత్రం ప్రజలకు సేవ చేయాలనే ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫి చేసి రైతుల కళ్ళలో ఆనందం నింపారాని, ఈ రోజు మనం అందరం ప్రజల మధ్యలో తిరుగుతున్నాం అంటే అది రేవంత్ రెడ్డి వల్లనే అని ఆయన అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రజల కష్టాలు తెలిసిన సామాన్య వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నడని, కాంగ్రెస్ పార్టీలో వారసత్వ రాజకీయాలు ఉండవని చేసే కృషి వల్లనే గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు ధైర్యం ఇవ్వడానికే ఈ కార్యక్రమం జరుగుతుందని, కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఎంతో అద్భుతమైన రోజు అని, ఈ రోజును ఎన్నటికీ మరువలేనిదని, సుదర్శన్ రెడ్డి వల్ల నా జీవితమే రాజకీయంగా మలుపు తిరిగిందని, నాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నాకు అవకాశం ఇచ్చారని, నేను చేసిన ప్రతి పోరాటంలో అండదండగ వుండి సహకారం అందించారని అన్నారు.బాల్కొండ నియోజక వర్గ నాయకులు నాకు ఎంతో సంహరించారాని, నిజామాబాదు లో చేసిన ప్రతి పోరాటానికి బాల్కొండ నుండి అనేక మంది వచ్చి నా విజయంలో పలుపంచుకున్నారని,ప్రతి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ పని చెప్పిన వంద శాతం పూర్తి చేసారని అన్నారు.గ్రామ గ్రామాన రైతు రుణమాఫి గురించి తెలపాలని మాణాల మోహన్ రెడ్డి అన్నారు.తహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ ఈ రోజు చేస్తున్న సన్మానం ప్రతి కార్యకర్తకు చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట తప్పకుండ చెప్పిన విధంగా రైతు రుణమాఫి చేసారని, రాబోయే కాలంలో రేవంత్ రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని తెలిపారు.విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ మాట్లాడుతూ నాకు పదవి వచ్చింది అంటే ఆది కార్యకర్తల గొప్పతనమే అని, కిసాన్ కాంగ్రెస్ విభాగంలో రైతు సమస్యల పట్ల చేసిన పోరాటాలు చూసే కాంగ్రెస్ పార్టీ నాకు పదవి ఇచిందని, రైతు రుణమాఫి అనేది దేశ చరిత్రలోనే మరువలేనిదని, ఒకేసారి రెండు లక్షలు చేయడం అనేది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందని కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత సంబురాలు చేయాలనీ అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి,గొర్త రాజేందర్,నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు,భీమ్గల మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి,బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మెండోర ముత్యం రెడ్డి,కమ్మర్పల్లి సుంకేత రవి,వేల్పూరు నర్సారెడ్డి,ఎర్గట్ల దేవరెడ్డి,మోర్తాడ్ రాములు, ముప్కల్ ముత్యం రెడ్డి,రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగా ప్రసాద్,రత్నాకర్,మర ఛంద్ర మోహన్,చంద్రు నాయక్, ఇట్టం జీవన్,కుంట రమేష్,జేజే నర్సయ్య,రంగు అనిల్ గౌడ్,మరియు అన్ని విభాగాల అధ్యక్షులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిడవిల్లాలి



## పచ్చదనానికై మిలర్స్ చేయూత

## 25 వేల మొక్కలు నాటే లక్ష్యం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

## నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మరో 5 కొత్త స్వచ్చంధ కార్యక్రమాలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



పచ్చదనం పరిడవిల్లాలి. పచ్చదనానికై మిలర్స్ చేయూత.25 వేల మొక్కలు నాటే లక్ష్యం. నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో 5 స్వచ్ఛంధ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శుక్రవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో జరిగిన మిల్లర్స్, అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభమయ్యాక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గంలో వేసవికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గించాలి, పర్యావరణం కాపాడుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యత మిల్లర్స్ చూసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే నాటిన ప్రతీ మొక్క నీ జియో టాగింగ్ చేసి మొక్కలను మున్సిపాలిటీ పర్యవేక్షిస్తుందన్నారు. ఆగస్టు ఒకటి నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నియంత్రించనున్నట్టూ. ప్లాస్టిక్ కవర్లు అమ్మే వ్యాపారులకు ఆగస్టు ఒకటి వరకు గడువు ఇస్తున్నట్టు, ఆగస్టు ఒకటి నుండి ఆగస్టు 15వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలను నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 తరువాత మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే ఆగస్టు 15 , 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో దాదాపు 10 వేల మంది విద్యార్థులతో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా చేయబోయే పలు కార్యక్రమాల గురించి తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో టాయ్లేట్స్ నిర్మాణం కోసం ఎవరైనా దాతలు ఉంటే స్వచ్ఛంద్దంగా ముందుకు రావాలని కోరారు. అదే విధంగా మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు అందరూ ప్రతిఒక్కరు ఒక్క మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవడం ద్వారా నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తులో మిర్యాలగూడలో పర్యావరణ సమస్య, వేసవిలో అధిక ఉష్ణోగ్రత ప్రభావం లేకుండా ఉంటుందన్నారు. సమావేశంలో ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ గారు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం, 20 జులై 2024
పేజీలు : 8



## ఆధార్ కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంచాలి



వార్త 8లో

# మెరుగైన వైద్యం అందించాలి

## కలెక్టర్ నారాయణ రెడ్డి

ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనం దుకుగాను హోలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ ఎస్.సురేందర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు



వార్త 2లో



## పాపిరెడ్డినగర్ కాలనీ సమస్యలపై రవి కుమార్ యాదవ్ పర్యటన

వార్త 8లో

## లంచం తీసుకుంటూ పట్టుబడిన మత్స్యశాఖ అధికారి ఠాగూర్ రూపేందర్ సింగ్



వార్త 2లో

# అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందరికి అందేలా చర్యలు తీసుకోవాలి

- అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలి
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి




వార్త 8లో

అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు.



## మానవత్వాన్ని చాటిన చేర్యాల సీఐ శ్రీను

వార్త 8లో



## అపూర్వ బదిరుల పాఠశాలలో అన్నదానం......

వార్త 8లో

# మెరుగైన వైద్యం అందించాలి





## కలెక్టర్ నారాయణ రెడ్డి

**హాలియా, అక్షిత ప్రతినిధి :**

ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనందుకుగాను హాలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ ఎస్.సురేందర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారువిద్య వైద్య రంగాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని,విధుల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా హాలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఆయన హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని సిబ్బంది హాజరు రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు, వార్డు ,ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్ ను జిల్లా కలెక్టర్ విధుల నుండి సస్పెండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారితో పాటు ఉప ఆరోగ్య కేంద్రాల ఇన్చార్జిలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలకు ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ల వివరాలు, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసవాలు, మాత, శిశు సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు ,తదిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వచ్చేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎవరైనా వ్యాధులకు గురైనట్లయితే తక్షణమే వైద్య సేవలందించేలా ఉండాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో మంచి వైద్యం అందించినట్లయితే ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా ఉండిపోతారని అన్నారు. ఆశ, ఏఎన్ఎంలు గ్రామస్థాయిలో బాగా పనిచేయాలని, ప్రతి గ్రామాన్ని తిరగాలని, అక్కడ శానిటేషన్, తాగునీటి పరిస్థితులు గమనించాలని, ప్రతి గ్రామంలో అంగన్వాడి ద్వారా గర్భిణి స్త్రీలు, బాలింతలు,చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఐరన్ మాత్రలను పరిశీలించాలని చెప్పారు .అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదయ్యేలా చూడాలని, వారు రెగ్యులర్గా ఆసుపత్రులకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆరవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో తెలుగు , ఇంగ్లీషును చదివించారు. అందరికీ రెండు జతల యూనిఫామ్ వచ్చాయా? పాఠ్య పుస్తకాలు ఇచ్చారా అని అడిగారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని? గుడ్లు ఇస్తున్నారా అని ప్రశ్నించారు .పిల్లలు బాగా చదువుకోవాలని సమాజంలో మంచి స్థానానికి రావాలని, ఇందుకు చదువు ఒక్కటే ఆయుధమని అన్నారు.తర్వాత ఆయన పదవ తరగతి గదిలోకి వెళ్లి పదవ తరగతి విద్యార్థులతో ఫిజిక్స్, ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించి అర్థాలను చెప్పమని అడిగారు. పదవ తరగతి తర్వాత ప్రత్యేకించి ఒకే అంశంపై దృష్టి సాధించవలసి ఉంటుందని, అందువల్ల విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలని, సబ్జెక్టుతో పాటు,ప్రతీది అర్థం చేసుకోవాలని, ప్రతిదానిపై అవగాహన కలిగి ఉండాలని ,ఉత్తీర్ణత మాత్రమే సరిపోదని, విషయంతో పాటు నేర్చుకొని ఉత్తీర్ణులు కావాలని సూచించారు. బీటెక్ అర్హత ఉన్నవారు సైతం ఔట్సోర్సింగ్ ఉద్యోగానికి వస్తున్నారని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నట్లయితే జీవితంలో మంచి స్థానాన్ని పొందవచ్చు అని, ఈ సంవత్సరం జిల్లాలో పదవ తరగతి పరీక్షలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తామని, విద్యార్థులు కష్టపడి చదివి 10 కి 10 పాయింట్లు సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్య ఇస్తున్నదని, డీఎస్సీ ద్వారా జిల్లాలోని పాఠశాలలకు మరింత మంది టీచర్లు వచ్చే అవకాశం ఉందని, అదేవిధంగా మనఊరు- మనబడి కింద పాఠశాలల్లో పనులు చేపట్టడం జరిగిందని, ఈ పనులన్నీ పూర్తయి పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు వస్తే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే అవకాశం కలుగుతుందని, అదేవిధంగా ఆస్పత్రుల ద్వారా సైతం మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం షెడ్డును ,అలాగే భోజనాన్ని తనిఖీ చేశారు.. మధ్యాహ్నం భోజనం షెడ్ ను తాగునీరు సరఫరా చేసే కులాయిల వద్దకు మార్చాలని, అదేవిధంగా కొత్త కిచెన్ షెడ్డుకట్టించేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా యూనిఫాంలో రావాలని, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని ,బాగా చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ, జిల్లా పరిషత్తు హాలియా ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ శైలజ తదితరులు ఉన్నారు.



# లంచం తీసుకుంటూ పట్టుబడిన మత్స్యశాఖ అధికారి ఠాగూర్ రూపేందర్ సింగ్

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు. జిల్లా మత్స్యశాఖ అధికారి టాగూర్ రూపేందర్ సింగ్ ఒక చాపల సొసైటీ సభ్యుడు నుండి 25000 రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల చెరువులలో చేపలు పట్టుకొనుటకు సొసైటీ కి అనుమతి ఇవ్వాల్సిందిగా సొసైటీ సభ్యులు జిల్లా మత్స్యశాఖ అధికారికి దరఖాస్తు పెట్టుకున్నారు. ఫిషింగ్ కి అనుమతి ఇవ్వకుండా రూపేందర్ సింగ్ గత కొన్ని రోజులుగా సొసైటీ సభ్యులు తిప్పుతున్నాడు.. 25000 లంచం ఇస్తేనే ఫిషింగ్ ఆర్డర్ ని ఇస్తానంటూ చెప్పటంతో సొసైటీ సభ్యులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.ఏసీబీ అధికారుల సూచన మేరకు శుక్రవారం ఉదయం 25000 రూపాయలు లంచం ఇస్తుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకుని రిమాండ్ కి తరలించారు.. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్ మాట్లాడుతూ ఇతనిపై అనేక అవినీతి ఆరోపణలు కలవు2016లో రూపేందర్ సింగ్ నిజాంబాద్ జిల్లాలో పనిచేసిన సమయంలో 5000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కేసు కూడా ఉన్నది.గత రెండు సంవత్సరాలుగా సూర్యపేట జిల్లాలో పనిచేస్తున్న ఇతనిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నవి. అని నల్గొండ ఏసిబి డిఎస్పి జగదీష్ చందర్ తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఏసిబి.సిబ్బంది పాల్గొన్నారు.

# వేచరేణిలో అమ్మ మాట అంగన్వాడి బాట

**చేర్యాల, జూలై 19 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పరిధిలో ఈనెల15వ తేదీ నుండి 20 తేదీలోపు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం వేచరేణి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు ర్యాలీగా నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల పైబడి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించి అంగన్వాడి కేంద్రాన్ని బలోపేతం చేయాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలు ఆటపాటలతో ఆరోగ్యంగా



ఉంటారని, అలాగే గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందించే పోషక ఆహారాలతోబిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందరికి అందేలా చర్యలు తీసుకోవాలి

### – అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలి

### – భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో

అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి కలెక్టరేటు సమావేశ మందిరంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పార్లమెంటు



సభ్యులు మాట్లాడుతూ ఈనెల 22 నుండి పార్లమెంట్ మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్నందున పార్లమెంట్ సభ్యుడినైన నా నుండి ప్రజలు ఎన్నో ఆశిస్తారని, వారి అంచనాలకు అనుగుణంగా ప్రశ్నోత్తరాల సమయంలో జిల్లా ప్రజల సమస్యలపై వివరించడానికి ఇలాంటి సమీక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇన్ పుట్ అందించి అందుకు అనుగుణంగా అభివృద్ధి నిధులు పొందాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 31 వేల కోట్లతో ఆగష్టు చివరిలోపు 2 లక్షల రైతు రుణ మాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నారని అన్నారు. రైల్వే శాఖ గురించి మాట్లాడుతూ జనగాం యాదాద్రి స్టేషన్ పనుల నిధులు శాంక్షన్ అయ్యాయని, జనగాం స్టేషన్ 50 శాతం, యాదాద్రి స్టేషన్ 20 శాతం పనులు కావడం జరిగిందని, డిసెంబరు చివరి లోగా అన్ని పనులు పూర్తి అయ్యేలా రైల్వే అధికారులు పూనుకోవాలని తెలిపారు. ప్రతి రోజూ ఇతర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగుల కోసం భువనగిరి, ఆలేరు, జనగాం స్టేషన్లలో రైళ్లు ఆగేలా, పుష్ పుల్ రైల్ భువనగిరి లో ఆగేలా, అలాగే ఇంటర్ స్టేట్ రైల్ సర్వీసులు ఆగేలా కృషి చేస్తానని తెలిపారు. ఆలేరు పెద్దవాగు అండర్ పాస్ రోడ్ విస్తరణ అవసరమున్నందున రైల్వే శాఖ దృష్టికి తెస్తామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీస్ పై మాట్లాడుతూ చిట్యాల– భువనగిరి రోడ్డు విస్తరణ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చి అనుమతులు సాధిస్తామని తెలిపారు. భువనగిరి ఎయిమ్స్ ఆసుపతిపై మాట్లాడుతూ ప్రతి రోజూ 2500 మందికి పైగా ఔట్ పేషెంట్లకు సేవలందిస్తున్నందున వారికి సరైన క్వాలిటీ సేవలు అందించాలని, ఎయిమ్స్ ఉన్న తరువాత ఎవ్వరూ కూడా హైదరాబాదు వెళ్లని విధంగా సేవలు మెరుగుపరచుకోవాలని సూచించారు. ఎయిమ్స్ వద్ద బస్సులు ఆగే విధంగా బస్సు స్టాప్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. డయాలసిస్, ట్రామకేర్ సేవలు పెంచుకోవాలని యాక్సిడెంట్, ఎవర్జెన్సీ సేవలను జాగ్రత్తగా నిర్వహించాలని, పేషెంట్ల నుండి సంతృప్తికరమైన ఫీడ్ బ్యాక్ అందేలా కృషి చేయాలని సూచించారు. భువనగిరి కోట క్రింద నుండి కోట పైవరకు మొదటి ప్యాకేజీ కింద శాంక్షన్ అయిన 56 కోట్లతో టెండర్ పనులు ప్రారంభించాలని తెలిపారు. నిరుద్యోగులకు సరైన ఉపాధి అవకాశాలు కలిగేలా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ నైపుణ్య



శిక్షణను పెంచాలని, ఏ రంగంలో శిక్షణకు ఆసక్తి కనబరుస్తారో గమనించాలని, డిమాండ్ ఉన్న కోర్సుల పట్ల శిక్షణ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో నడుస్తున్న పరిశ్రమల పట్ల ప్రజలకు తెలిసేలా, వారికి ఉపాధి కల్పించేలా క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని, ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం 18 ట్రేడులలో ఉపాధి కల్పిస్తున్నందున గ్రామం, మున్సిపాలిటీ వారిగా ప్రచారం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని తెలిపారు. త్రాగునీరు సంబంధించి జల్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి గ్రామం, అవాసంలో త్రాగునీరు అందించాలని, కొత్తగా ఏర్పాటైన ఆవాసాలకు కూడా త్రాగునీరు అందించాలని, ఎక్కువ మొత్తంలో నీరు అందేలా చూడాలని తెలిపారు. సమగ్ర శిశు పథకం క్రింద నడుస్తున్న అంగన్వాడీలకు స్వంత భవనాలు లేని వివరాలను అందించాలని, భవనాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణాభివృద్ది సంస్థ గురించి మాట్లాడుతూ.. ఉపాధి పనులలో అరులైన వారికి పని కల్పించాలని, అలాగే గ్రామాలలో చెరువుల పూడికతీత, ఫారం పాండ్స్, కాలువలలో పూడికతీత, చేపల చెరువులు, పండ్ల తోటల పెంపకం, వ్యక్తిగత భూములలో భూమి అభివృద్ధి పనులు, కందకాల పనులు చేపట్టాలని, గ్రామాల అవసరాల పనులు పూర్తి చేయాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమల పట్ల నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, ఎన్.జి.టి. గైడ్ లైన్స్ పాటించేలా క్షేత్రస్థాయిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పనిచేయాలని తెలిపారు.

### రైతు రుణమాఫీ చరిత్రాత్మకంగా నిలుస్తుంది

### – భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

గురువారం జరిగిన రైతు రుణమాఫీ చరిత్రాత్మకంగా నిలుస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ 31 వేల కోట్లతో 2 లక్షల రుణ మాఫీ ఎక్కడా జరుగలేదని, నిన్న రాష్ట్రంలో మొత్తం పండుగ వాతావరణం ఉందని, ఇది మంచి పరిణామమని, అలాగే ఆరు గ్యారెంటీ పథకాలను ఇంకా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్రాల ఆధ్వర్యంలో జరిగే పనులు, నిధులు, వాటి ప్రయోజనాలు ప్రజలకు తెలియాలని అన్నారు. సాగునీరు సంబంధించి ధర్మారెడ్డి, బునియాదిగాని కాలువ, పిన్నాయిపల్లి పనులు ఈ బడ్జెట్లోనే పెట్టే విధంగా కృషి చేస్తానని, దాదాపు 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది కాబట్టి ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి రెండు సంవత్సరాలలో కాలువల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. బస్వాపూర్ మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. అన్ని ఆర్.టి.సి. డిపోల మేనేజర్లతో మాట్లాడడం జరిగిందని, అన్ని గ్రామాలకు బస్సులు వచ్చేలా 31 రూట్లకు గాను 23 రూట్లకు బస్సులు ఏర్పాటు అయ్యాయని, మిగతా 8 రూట్లకు కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, అలాగే కొన్ని బస్సులు భువనగిరిలో ఆపడం లేదని, వాటిని కూడా బస్టాండ్లో ఆపేలా చేస్తామని తెలిపారు. ముత్తిరెడ్డిగూడెం దగ్గర పది ఎకరాలలో స్టేడియం కడతామని, అలాగే భువనగిరి కోట పనులు సంబంధించి రోప్ వే, కేఫ్టోరియం తదితర పనులకు బడ్జెట్ శాంక్షన్ అయినందున పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రి ద్వారా పూర్తి స్థాయి వైద్య సేవలు అందేలా చూస్తామని, భువనగిరిలో మెడికల్ కాలేజీ శాంక్షన్ అయ్యిందని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు మెరుగయ్యాయని, ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో ఆసుపత్రిని ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మహదేవ్ పూర్ పురాతన దేవాలయాన్ని ప్రసాదం స్కీమ్ క్రింద అభివృద్ధి చేస్తామని, పోచంపల్లి హెరిటెజ్ కోసం ప్రత్యేక నిధులు తెచ్చేలా చూస్తామని, అలాగే ఉపాధి పనుల ద్వారా గ్రామీణ రోడ్ల పనులు పూర్తి చేస్తామని, పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువ నిధులు పొంది ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

### రాష్ట్రంలో వ్యవసాయం పెరగాలి

### – ఏ పథకం ఏ విధంగా ప్రజలకు ఉపయోగపడుతుంది అనేది ప్రజలకు వివరించాలి

### – తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

రాష్ట్రంలో వ్యవసాయం పెరగాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. వారు మాట్లాడుతూ రైతాంగం అవసరం తెలుసుకొని, రైతాంగం మేలు కోరి రాష్ట్ర ముఖ్యమంత్రి 2 లక్షల రుణ మాఫీ ప్రకటించి నిన్న మొదటి విడుతగా 6098 కోట్లతో ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశారని అన్నారు. ఏ పథకం ఏ విధంగా ప్రజలకు ఉపయోగపడుతుంది అనేది ప్రజలకు వివరించాలని, వారికి అందుబాటులోనికి తేవాలని, పేదవారికి కేంద్ర ప్రభుత్వ నిధులు ఉపయోగపడేలా చూడాలని, అందుకోసం ఇలాంటి సమీక్షలు చాలా అవసరమని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా నిధుల మంజూరీతో ఇంకా ఎక్కువ మొత్తంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులు చాలా అవసరమని, గ్రామాల అభివృద్ధికే కాకుండా ప్రజలకు ఉపాధి కలుగుతున్నందున ప్రజలకు ఉపయోగపడే పనులను పెంచాలని సూచించారు.

### జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అందరికి అవగాహన ఉండాలి

### – జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అందరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అన్నారు. వారు మాట్లాడుతూ జిల్లాలో లేని, జిల్లాకు అవసరమైన పథకాలు గుర్తించి వాటి కార్యాచరణకు వివరాలు అందించాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల వివరాలను ఎంపీ కి అందించాలని, వారు పనుల పురోగతిని ఇంకా ముందుకు తీసుకెళ్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, మున్సిపల్ చైర్మన్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియా అవార్డ్స్...!







## అందుకున్న వాస్విక్‌ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగాం జిల్లాకి చెందిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఉప్పలాంచి హేమంత్ గారికి వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ వారు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియా అవార్డ్స్ నీ శుక్రవారం రోజున డిల్లీ లోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా అందించారు. అనంతరం ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ... తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు... ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు వరించడం ఆనందంగా ఉందని, దీనితో సమాజంపట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ బాధ్యతగల ఈ దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితంలో పదిశాతం సమయాన్ని గాని, పదిశాతం సంపదని గాని సమాజ శ్రేయస్సుకై వెచ్చించాలని పిలుపునిచ్చారు.

# బాచుపల్లి లో ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై బాచుపల్లి పరిధి అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖా అమ్మమాట.అంగన్వాడీ బాట ప్రభుత్వం 'అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,అదే విధంగా గర్భిణీలు, బాలింతలు చంటి పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి తెలియజేసి,చిన్నారులకు, వారి తల్లులకు ఆపిల్ పండ్లు,అరటి పండ్లు,బిస్కెట్లు పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం




కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అక్షరాభ్యాస పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు నూతన బోధన పద్ధతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని, ఓ వైపు అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర సీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి సీతారాం రెడ్డి, యుద్ధం రెడ్డి జీతయ్య, సత్తి రెడ్డి, ఏ శంకర్ కె నారాయణ, బల్ రెడ్డి, రాంచందర్ నాయక్, హరి నాయక్, శంకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వీర రెడ్డి, వెంకటేష్ పటేల్, గోంగుల నవీన్, జీతూ, రాజేందర్, సాయి రాజ్, మురళి, ప్రశాంత్ రెడ్డి, కె .లచ్చి రెడ్డి, కె .వీర రెడ్డి, జితేందర్ రెడ్డి, పరమేష్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ ఐ సి డి ఎస్ అధికారి సిడిపిఓ శారద సూపర్వైజర్ రేణుక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆరోగ్యశాఖ వైద్య బృందం అంగన్వాడి ఉపాధ్యాయులు స్రవంతి భాగ్య భాగ్య సరిత జ్యోతి ఉమా తదితరులు పాల్గొన్నారు..




# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తం

### -వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి

### -అత్యవసర సమయాల్లో అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111

### -పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జలాశయాలు చెరువులు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అత్యవసర సమయాల్లో సహకారం అందించేందుకు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111 అందుబాటులో వుంటుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా స్థానిక పోలీసులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్లు గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఎలాంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.చెరువులు కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని సూచించారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే



ఆవకాశం ఉండటంతో రోడ్డు రవాణా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామాల్లోని కుంటలు చెరువులు వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు.విద్యుత్ స్తంభాలు విరిగినా ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు పొలాల్లో పనిచేసే కూలీలు పుశువులు గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వైటిపిఎస్,ప్రభుత్వ వైద్య కళాశాల, ఇతర ప్రభుత్వ పనులను త్వరగా పూర్తి చేయాలి





## కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో చేపట్టిన వైటిపిఎస్, ప్రభుత్వ వైద్య కళాశాల, అలాగే మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఎస్ జిఎఫ్ కింద మంజూరైన పనులు,ఇతర ప్లాన్ల కింద మంజూరైన వివిధ రకాల ప్రభుత్వ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ఈ పనుల పూర్తికి గాను,వంగమర్తి, గొట్టుముక్కల టీజీఎండిసి రీచుల నుండి ఎలాంటి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా అవసరమైన ఇసుకను వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పైన పేర్కొన్న ప్రభుత్వ పనులకు ఇసుకను పని దినాలలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పంపించాలని, అలాగే ఇసుక పంపించే ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో ఇసుక వాహనాలను పర్యవేక్షించేందుకుగాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క ఇసుక వాహనం దుర్వినియోగం చేసినా, లేదా నిర్దేశించిన ప్రకారం కాకుండా ఇతరత్రా పనులకు వినియోగించిన అలాంటి వాహనాలపై క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా చేపట్టిన అన్ని సివిల్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన ఇసుకను వెంటనే ఇవ్వడం జరుగుతుందని, అదే సమయంలో ఇసుక ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా పోలీస్, రెవెన్యూ, మైనింగ్, టీజీ ఎండిసి శాఖల ద్వారా పూర్తిస్థాయిలో పర్యవేక్షించేందుకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

# అభివృద్ధి బాటలో సుధా బ్యాంక్

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న సుధా బ్యాంకు సాంకేతిక రంగంలో ముందంజలో సుధా బ్యాంక్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారంసూర్యాపేటపట్నంలోని.ఫంక్షన్ హాల్ లో సుధా బ్యాంక్ 25 వ ,వార్షిక సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ ,చైర్మన్ మీలా మహదేవ్ ,మాట్లాడుతూ వాటాదారుల ,ఖాతాదారుల సేవకై నిరంతరం సుధా బ్యాంక్ అంకితమై పనిచేస్తుందన్నారు. 25వ వార్షికానికి అద్భుతమైన పనితీరు కనబరిచి వాటాదారులకు 20% డివిడెండ్ ఇవ్వడం ఎంతో సంతోషపరిచిందన్నారు .ఈ సమావేశంలో 25వ వార్షిక నివేదికతో ,పాటు వివిధ పద్దులను సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం పొందారు .రాబోయే నాలుగు నెలల్లో బ్యాంకు 25వ సంవత్సరం పూర్తి చేసుకుంటుంది ఆ సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు .బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ బ్యాంక్ వ్యవస్థాపన నుండి ఇప్పటివరకు ఎంతో నిబద్ధతతో నిర్వహణ ఎలా సాగుతుందో పటాదారులకు వివరించారు .ఈ సమావేశానికి వాటాదారులు పెద్ద ఎత్తున హాజరైనారు. బ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల మాట్లాడుతూ మహిళలు కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి సెల్ఫోన్ ద్వారా తమ ఖాతాల్ని తేలిగ్గా నిర్వహించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంకు వాటాదారులు గండూరి శంకర్, తోటశ్యాం ప్రసాద్,ఇరుగు కోటేశ్వరి బ్యాంకు డైరెక్టర్లు భువనగిరి భాస్కర్ ,శంకర్లాల్, కక్కిరేణి చంద్రశేఖర్ ,ఏపూరి శ్రవణ్ కుమార్, మీలా సందీప్, వెంపటి వెంకటరమణ పాల్గొన్నారు.



# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**-మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా అధికారులకు తెలియజేయాలని ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.లోతట్టు ప్రాంతాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి అక్కడికి చేర్చాలని అలాగే పునరావాస కేంద్రాల్లో వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు ప్రజాప్రతినిధులు అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**

వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్ చేయాలని డ్రైనేజ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ ఎంపీ నామ సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు హెల్త్ సబ్ సెంటర్స్ జిల్లా ప్రధాన వైద్యశాలలో సరిపడ మందులు సిద్ధంగా వుండే విధంగా చూసుకోవాలని అంటు వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని అధికారుల అందరూ సమన్వయంతో కలిసి పని చేస్తూ ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలన్నారు.

# బాలమర్తి పాండుకు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నేత

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన బాలమర్తి పాండు అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో పాపగంటి చిన్నబాబు రంజిత్ కిరణ్ మురళి నాగేశ్వరరావు నాయుడు నరేష్ కావూరి శీను గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం కొడకండ్ల మండలం పాఖాల గ్రామాన్ని సందర్శించి మండల ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ లను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేయాలన్నారుఅంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి... విద్యార్థులతో మాట్లాడారు. పౌష్టికాహారం కొరకు విద్యార్థులకు ఇచ్చే గ్రుడ్లను, వేయింగ్ మిషన్ తో విద్యార్థుల ఎదుగుదలను పరిశీలించారు. ఆ తర్వాత డైనింగ్ హాల్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు నీట్ గా పెట్టాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. వానకాలన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్యం పైన ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. అనంతరం కొడకండ్ల పి. హెచ్. సి. ని కలెక్టర్ సందర్శించారు. రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఓ. పి. (ఔట్ పేషంట్ )నమోదు పెంచాలన్నారు. గర్భిణీ స్త్రీలకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు ఎక్కువగా జరగాలన్నారు. గర్భిణీ స్త్రీలతో నిరంతరం వైద్య సిబ్బంది ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవాలని, నిర్లక్ష్యం చేయొద్దన్నారు. తదనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ధరణి దరఖాస్తుల పై రెవెన్యూ అధికారులు వివరిస్తూ, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించామని, కొత్తగా 13 మాత్రమే వచ్చాయని వివరించగా తక్షణమే వాటిని కూడా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. రికార్డ్ రూమ్ కు సంబంధించి రికార్డ్ లన్ని అప్ డేట్ చేస్తుండాలన్నారు. కులధృవీకరణ, ఆదాయం ధ్రువీకరణ తదితర పత్రాలు సకాలంలో జారిచేయాలన్నారు. అంతకుముందు పాఖాల మండల ప్రాథమికోన్నత పాఠశాలలో వన మహోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ మొక్కను నాటారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాము, నోడల్ అధికారి గ్రేస్ కెజియా రాణి, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తమ్మి, టీ. ఎస్. ఈ. డబ్ల్యూ. ఐ. డి. సి. డి. ఈ. కృష్ణకుమార్, ఏ. ఈ. రమేష్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్ , పి. హెచ్. సి. డాక్టర్ హరికృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావుకి అపూర్వ స్వాగతం

**-అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు నడుమ ఘన సన్మానం**

**-బాణాపురం లో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బాణాపురం వచ్చిన ఆయనకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వాగత ర్యాలీ నిర్వహించారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాణాపురం గ్రామ రైతు వేదిక నందు రైతు రుణమాఫీ సంబరాల్లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు బుల్లెట్ బాబు పసుపులేటి దేవేంద్రం మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రరెడ్డి బాణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రేస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అమ్మపాలెంలో వైద్య శిబిరం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలు పలువురు వివిధ రకాల టెస్టులు చేయించుకున్నారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ హాస్పిటల్ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు గ్రామ పెద్దలు రంజాన్ వెంపటి శ్రీను రామ్మూర్తి భాస్కరు తదితరులు పాల్గొన్నారు.



# కోస్గి మండలంలో జిల్లా పర్యటించిన కలెక్టర్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**





నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం జిల్లాలోని కోస్గి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రోగులు, గర్భిణీలతో మాట్లాడి అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలతో ఉన్న మాత శిశు సంరక్షణ కార్డులను పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కేంద్రంలోని స్త్రీల వార్డులో మంచాలపై బెడ్ షీట్లు లేకపోవడం, వార్డు అంతా అపరిశుభ్రంగా ఉండడం చూసిన కలెక్టర్ అక్కడి మెడికల్ ఆఫీసర్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి అవసరమైన మందులు ఉన్నాయా ? లేదా అని అడిగి ఏ ఏ మందులు అవసరమో ఇండెంట్ రాసి ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. ఆసుపత్రికి సంబంధించిన ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ ల రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి నిర్దేశించిన ప్రసవాల జాబితాను కలెక్టర్ పరిశీలించి చిన్న చిన్న కారణాలతో జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయరాదని మెడికల్ ఆఫీసర్ కు చెప్పారు. కాన్పుల సంఖ్య ఎందుకు తక్కువ ఉన్నాయని వైద్యురాలిని, వైద్య సిబ్బందిని నిడదీశారు. ఈ డీ డీ క్యాలెండర్ ను ఫాలోఅప్ చేసుకోవాలన్నారు. పాముకాటు బాధితులను కూడా జిల్లా ఆస్పత్రికి ఎందుకు రెఫర్ చేశారని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకుంటే రిఫర్ చేసే పరిస్థితి ఉండదన్నారు. రిజిస్టర్ల నిర్వహణతో పాటు మెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరు కూడా సక్రమంగా లేక పోవడానికి గమనించిన కలెక్టర్ వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. డాటా ఎంట్రీని క్రమం తప్పకుండా చేయాలన్నారు. అనంతరం మండలంలో రైతు రుణమాఫీ పొందుతున్న రైతుల జాబితాపై మండల వ్యవసాయ అధికారితో చర్చించి, ఎంతమంది రైతులకు రుణమాఫీ డబ్బు జమ అయిందని అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా ఆస్పత్రి ఆవరణలో మొక్కను నాటిన కలెక్టర్ కోస్గి మార్గంలో రోడ్డు పక్కన అవెన్యూ ప్లానింగ్ టేషన్ ను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. లక్ష్యం ప్రకారం మొక్కలు నాటకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సంబంధిత సిబ్బందిని సున్నితంగా హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కోసిగి మండలంలోని బోగారం జిల్లా పరిషత్ పాఠశాలను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. 8, 9, 10 వ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. 8వ తరగతి విద్యార్థులతో సాంఘిక శాస్త్రంలోని ధ్రువ ప్రాంతాల పాఠ్యాంశాన్ని విద్యార్థులతో చదివించారు. కొంతమంది విద్యార్థుల అనుపస్థితి ( అబ్సెంట్) పై ఆరా తీశారు. విద్యార్థులు పాఠశాలకు ఎక్కువ రోజుల పాటు హాజరు కాకపోతే క్లాస్ టీచర్ వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను పాఠశాలకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొందరు విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లేకపోవడాన్ని చూసి అందరికీ యూనిఫామ్ లు ఇవ్వలేదా అని పాఠశాల హెచ్ఎం ను ప్రశ్నించారు. ఒకరిద్దరు విద్యార్థులు తమ సైజు కు సరిపడా యూనిఫామ్ లు లేవని కలెక్టర్ కు తెలపడంతో స్పందించిన ఆమె వెంటనే వారి కొలతలు తీసుకుని యూనిఫామ్ లు కుట్టించి ఇవ్వాలని ఆదేశించారు. 6 వ తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ అక్కడి డిజిటల్ తెర పై పాఠ్యాంశాలు బోధించే తీరును, విద్యార్థుల హోంవర్క్ ను పరిశీలించారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో 82 శాతం ఉత్తీర్ణత ఉందని, ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, పదో తరగతిలో కనీసం నలుగురు విద్యార్థులైనా 10 జీ పీ ఏ సాధించాలని ఆమె పదో తరగతి విద్యార్థులకు సూచించారు. తర్వాత పాఠశాల ఆవరణలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన కొళాయి, పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించారు. మద్దూర్, కోస్గి మండలాల్లోని పాఠశాలలన్నింటిలో వారం రోజులలోపు నిర్మాణ పనులన్నీ పూర్తిచేయాలని ఏఈని ఆదేశించారు. అదే పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. కాగా జిల్లా పరిషత్ పాఠశాలలోనే ప్రాథమిక పాఠశాలను కొనసాగించడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అక్కడే ఉన్న గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మన ఊరు – మనబడి ద్వారా ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు జరిగాయని, ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా కొత్త పనులు చేస్తున్నారని, ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయించేందుకు ప్రయత్నిస్తానని గ్రామ పెద్దలకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. చివరగా కోస్గి ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి దరఖాస్తుల అప్ లోడ్ ను పర్యవేక్షించారు. గృహజ్యోతి, 500 గ్యాస్ సిలిండర్ రావడంలేదని ఫిర్యాదులు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని అక్కడి సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లను ఆమె ఆదేశించారు. స్వయంగా కలెక్టరే ల్యాబ్ ట్యాప్ లో రెండు దరఖాస్తులను అప్ లోడ్ చేశారు. రోజుకు ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయని, ఎన్ని అప్ లోడ్ చేస్తున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న తహాసిల్దార్ శ్రీనివాస్ తో ధరణి దరఖాస్తుల పెండింగ్ గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్ ఎప్పటికప్పుడు ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కోస్గి ఎంపీడీవో జయలక్ష్మి, గుండుమల్ తహాసిల్దార్ భాస్కర స్వామి, పి ఆర్ ఏ ఈ విలోక్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# నంగునూరులో వన మహోత్సవం....



**నంగునూరు,అక్షిత ప్రతినిధి**

నంగునూరు గ్రామ పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏ పి ఓ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నంగునూరు బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు డివైడర్ పైన మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింగరావు, కారోబార్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.


# డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఫ్యాన్‌ల బహుకరణ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుండటంతో డివైఎఫ్ఐ గ్రామ శాఖ ఆద్వర్యంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు జి.పురుషోత్తం రెడ్డికి సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యను చూసి స్పందించి సహకారం అందించిన డివైఎఫ్ఐ గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు ఏలే శ్రీకాంత్,సిల్వేరు రమేష్ నాయకులు మార్త భూపాల్ రెడ్డి,మాజీ యంపిటిసి బడుగు రమేష్,మాజీ ఉప సర్పంచ్ బల్గూరి అంజయ్య,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అంబటి మల్లారెడ్డి,రుద్ర శంకర్,మోటె స్వామి,ఉపాద్యాయులు కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంచాలి






## సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య

## సిపియం ఆద్వర్యంలో ఆధార్ కేంద్రం ముందు దర్నా

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలో ఆదార్ కేంద్రం ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపియం పోరుబాటలో భాగంగా తాళం వేసి ఉన్న ఆధార్ కేంద్రం వద్ద మండల కమిటి ఆద్వర్యంలో దర్నా నిర్వహించి అనంతరం తహసిల్ధార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఉండబడిన ఏకైక ఆధార్ కేంద్రం నిత్యం తెరవకపోవడంతో 30 రోజుల వరకు ఆధార్ కేంద్రం మూసివేయబడుతుందని బోర్డు పెట్టడంతో ప్రజలు వెనుదిరిగి వెళ్ళి వేరే మండలాల్లో చేయించుకుంటున్నారన్నారు. నిర్వాహకులను ప్రశ్నించగా సర్వర్ రావటం లేదు అందుకే మూసి ఉంటుందని నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఉన్న ఒక్క ఆధార్ కేంద్రం పనిచేయకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని ఆధార్ కేంద్రం ప్రతి రోజు సక్రమంగా నడిచేలా చర్య తీసుకోవాలని సమగ్ర దర్యాప్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,గాదె నరేందర్,మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు,కల్లూరి నగేష్,బావండ్లపల్లి బాలరాజు,వేముల సైదులు,గొరిగె సోములు,ఎర్ర రవిందర్,కట్ట అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలలో మెరుగైన వైద్యం అందించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

చింతలపాలెం/ మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి

మేళ్లచెర్వు లోని పి.హెచ్.సి.ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు పడుచున్నందున మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రభలకుండా పి.హెచ్.సి.కి వచ్చే వారికి టెస్టు చేపట్టి రిపోర్ట్ ఆధారంగా చికిత్స అందించాలని, పి.హెచ్.సి ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పి.హెచ్.సి లలో మందుల కొరత ఉండకూడదని మందుల స్టోర్ తో పాటు స్టాక్ వివరాలను పరిశీలించారు.తదుపరి సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి ప్రతి ఒక్కరు హాస్పిటల్ లో అందుబాటులో ఉండాలని సిబ్బంది కి సూచించారు.ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌజ్ నిర్మాణ స్థలంను పరిశీలించిన జిల్లా కలెక్టర్చింతలపాలెం మండలం వెల్లటూరు రెవిన్యూ పరిధిలో నిర్మించే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంపు హౌజ్ నిర్మాణానికి అవసరమయ్యే 68.28 ఎకరాల భూమిని పరిశీలించి త్వరిగతిన భూసేకరణ చేపట్టి పంపు హౌజ్ నిర్మాణంకు కృషి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ ఆర్.డి.వో. శ్రీనివాసులు,డాక్టర్ వేణు గోపాల్, మేళ్లచెర్వు తహసీల్దార్ జ్యోతి, చింతల పాలెం తహసీల్దార్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# పాపిరెడ్డినగర్ కాలనీ సమస్యలపై రవి కుమార్ యాదవ్ పర్యటన

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శుక్ర వారం రోజు లింగంపల్లి డివిజన్, పాపిరెడ్డినగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక డ్రైనేజీ పొంగిపోర్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాలనీ వాసులు తెలియజేయగా లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ , బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ, చాలా వరకు పూర్తిగా పాడైపోయాయని , లైన్లు మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు, కాలనీ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడగా వారు సత్వరమే పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు, వారు చేయలేని పక్షంలో తన సొంత నిధులతోనైనా పూర్తి చేయిస్తానని హామి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాజుశెట్టి, రమేష్, నరసింహ, నర్సింగ్ యాదవ్ , నీలకంఠ రెడ్డి, అజరత్, సిద్దు, రాజమణి ,మీనమ్మ, కృష్ణవేణి, జ్యోతి, మహేష్, శ్యామ్, స్వప్న, అంకమ్మ, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన చేర్యాల సీఐ శ్రీను

చేర్యాల,జులై 19 అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన బొంగు తిరుపతి రెడ్డి, శుక్రవారం చేర్యాల పట్టణ మార్కెట్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తిరుపతి రెడ్డి మూర్ఛతో కింద పడిపోగా, అదే సమయంలో చేర్యాల సీఐ ఎల్. శ్రీను, లంచ్ కి వెళ్తుండగా వెంటనే తన పోలీస్ వాహనాన్ని ఆపి అట్టి వ్యక్తిని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్ తో వైద్య పరీక్షలు చేయించినారు. అనంతరం వారి బంధువులకు సమాచారం అందించి ఆ వ్యక్తిని అప్పగించి మానవత్వాన్ని చాటిన చేర్యాల సిఐ శ్రీను. ఈ సందర్భంగా చేర్యాల స్థానికులు సిఐ కి ధన్యవాదాలు తెలిపారు.

# అపూర్వ బదిరుల పాఠశాలలో అన్నదానం......

## కుమారుడి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహణ....

సూర్యాపేట అక్షిత ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అపూర్వ బదిలీల పాఠశాలలో బొజ్జ శ్రీకర్ జన్మదిన సందర్భంగా గురువారం రాత్రి ఆయన కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి దుర్గ పివిసి పైప్స్ ఇండస్ట్రీ యజమాని బొజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తోటి వారికి తమ వంతు సహకరించాలని సూచించారు. ఏదైనా వేడుకలను, జన్మదినాలను పురస్కరించుకొని నిరుపేదలకు అనాధలకు సహాయం చేయాలని దీనివల్ల ఎంతో సంతోషం లభిస్తుంది అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బొజ్జ శ్రీకర్ జన్మదిన సందర్భంగా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నామని అదే తరహాలో ఈసారి కూడా అపూర్వ పాఠశాలలో విద్యార్థులకు తమ వంతు సహాయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అంతకముందు అపూర్వ బదిలీల పాఠశాలకు.పదివేల రూపాయల చెక్కును అందజేశారుఅనంతరం విద్యార్థులతో కలిసి భారీ కేకులు కట్ చేసి స్వీట్ల పంపిణీ విద్యార్థులతో కలిసి కుటుంబ సభ్యులు భోజనంచేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బొజ్జ మునిత శ్రీ నిత్య పాల్గొన్నారు.